www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
కరీంనగర్
మంగళవారం 22-8-2017





జనపదమే.. జానపదం

● నేడు అంతర్జాతీయ జానపద కళల దినోత్సవం

- ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్

మధ్యపేజీల్లో...









అయ్యా.. బాంబోయ్...

కరీంనగర్ బస్టాండ్.. మధ్యాహ్నం నాలుగు గంటల సమయం.. 11వ నంబర్ ప్లాట్‌ఫామ్ వద్ద ఒక్కసారిగా కలకలం.. పోలీసులు వచ్చి అక్కడ ఉన్న బాంబును గుర్తించారు.. వెంటనే ప్రయాణికులను దూరం వెళ్లాల్సిందిగా సూచించారు.. ప్రత్యేక నిపుణులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి వచ్చి బాంబును పరిశీలించారు... పేలుడు తీవ్రత ఎక్కువ ఉండకుండా బాంబు చుట్టూ టైర్లను అమర్చారు.. అనంతరం దానిని పేల్చివేశారు... ఇదంతా ఏంటనుకుంటున్నారా.. బాంబులు, పేలుడు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ పోలీసులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు... ఈ సందర్భంగా వన్‌టౌన్ సీఐ తుల శ్రీనివాసరావు పేలుడు పదార్థాలు కనిపిస్తే ప్రజలు ఏ విధంగా స్పందించాలనే విషయాలు వివరించారు.. - కరీంనగర్ క్రైం

భూసేకరణ వేగవంతం చేయాలి

20లో

● కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ - ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్



కమ్మేస్తున్న కాలుష్యం..

● వాహనాల తనిఖీని గాలికి వదిలేసిన రవాణాశాఖ

● ఇష్టారాజ్యంగా పొల్యూషన్ సర్టిఫికెట్‌ల జారీ

6లో

- కరీంనగర్ క్రైం

కాళేశ్వరంపై నేడు ప్రజాభిప్రాయ సేకరణ

● కేంద్ర పర్యావరణ బృందం రాక ● ప్రజలను సమీకరిస్తున్న టీఆర్ఎస్ ● కరీంనగర్ రాజశ్రీ గార్డెన్ వేదిక

రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది.. ఏడాదిలోగా పంప్‌హౌస్‌ల నిర్మాణాన్ని పూర్తి చేసి నీటిని శ్రీరాంసాగర్‌కు తరలించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేసింది.. ఈ నేపథ్యంలో మంగళవారం కేంద్ర పర్యావరణ శాఖ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగనున్నది. ఈ ప్రాజెక్టుకు ప్రజల ఆమోదం ఎంతగా ఉందో కేంద్ర బృందం ఎదుట ప్రదర్శించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు గృహంలో శనివారం సాయంత్రం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌తో సమావేశం నిర్వహించారు. మంగళవారం రేకుర్తిలో, 24న మెట్‌పల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ ఉన్నందున నాలుగు జిల్లాల పరిధిలోని ప్రజలు ఈ సమావేశానికి హాజరై ప్రాజెక్టు నిర్మాణానికి అనుకూలంగా ఉన్న విషయాన్ని స్పష్టం చేసేలా చూడాలని సూచించారు. భూసేకరణ విషయంలో ప్రజలకు అన్యాయం జరుగుతున్నదని పలు ఆందోళనలు చేపట్టిన కాంగ్రెస్ మాత్రం ప్రజాభిప్రాయ సేకరణపై స్పందించడం లేదు.



మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మించే స్థలం

8లో

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

టాస్క్‌ఫోర్స్ దాడులు...

● లక్ష రూపాయల గుట్కా, 6 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం సీజ్ - కరీంనగర్ క్రైం

7లో

రైతులు ఆధార్ లింక్ చేసుకోవాలి

- నెలాకరులోపు పీఎంఎఫ్‌బీవై ప్రీమియం చెల్లించాలి
- జగిత్యాల లీడ్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ



ఇంటర్వ్యూ

జగిత్యాల అగ్రికల్చర్: పంట రుణాలు పొందిన రైతులు సంబంధిత బ్యాంకులకు వెళ్లి క్రాప్ ఇన్సూరెన్స్‌కు ఆధార్ కార్డు లింక్ చేసుకోవాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వంఅందించే 7శాతం వడ్డీ రాయితీ వర్తించదని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ గౌతమ్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో పంట రుణాల పరిస్థితి, క్రాప్ ఇన్సూరెన్స్, ముద్ర రుణాలు, రుణ మాఫీ నిధుల పూర్తి వివరాలను ఆంధ్రజ్యోతితో వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: జగిత్యాల జిల్లాలో పంట రుణాల టార్గెట్ ఎంత? ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారు?

లక్ష్మీనారాయణ: జిల్లాకు ఈ సంవత్సరానికి మొత్తం రూ.1307 కోట్ల పంట రుణాలు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఇందులో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రూ.784 కోట్లు ఇవ్వాలన్న లక్ష్యానికి ఆగస్టు ఒకటో తేదీ వరకు 248 కోట్ల రూపాయల వరకు అందజేశాం. ఒకటో తేదీ తర్వాత నుంచి పంట రుణాల పంపిణీ వేగంగా సాగుతోంది. రబీ సీజన్‌లో రూ.523 కోట్ల పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.జిల్లాలో ఆంధ్రబ్యాంక్, కెడీసీసీ బ్యాంకులు లక్ష్యానికి దగ్గరగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు ఏవిధంగా ఉంది?

లక్ష్మీనారాయణ: ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద వరి సాగు చేసిన రైతులు ఈనెల 31వ తేదీలోగా పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలి.లేనిపక్షంలో బీమాకు అనర్హులవుతారు. వ్యవసాయ అధికారుల ద్వారా రైతులను చైతన్య పరిచి పంట రుణాలను రెన్యువల్ చేసుకునేలా చర్యలు చేపడుతున్నాం. బ్యాంకర్లతో మాట్లాడి జాప్యం చేయకుండా వెంటనే రెన్యువల్ చేయడంతోపాటు బీమా పథకంలో రైతులు చేరే విధంగా చర్యలు చేపట్టాలని సూచిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వం విడుదల చేసిన నాలుగో విడత రుణ మాఫీ నిధులు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి.

లక్ష్మీనారాయణ: జగిత్యాల జిల్లాకు నాలుగో విడత కింద రూ.109,64,83,628 రావాల్సి ఉంది. ఇందులో ఎస్‌బీఐ, యూబీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐకి సంబంధించి ఇంకా రూ.15.32 కోట్ల రుణమాఫీ నిధులు రావాల్సి ఉంది.ప్రభుత్వం నుంచి రాగానే సంబంధిత రైతుల ఖాతాలో వేసేవిధంగా చర్యలు చేపట్టాం.

ఆంధ్రజ్యోతి: పంట రుణాల పంపిణీలో బ్యాంకులు జాప్యం చేస్తున్నాయనే రైతుల ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

లక్ష్మీనారాయణ: రైతులు బ్యాంకుల్లో పంట రుణాలను తీసుకోవడానికి వెళ్లేటప్పుడు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకెళ్లాలి. బ్యాంక్ నిబంధనల ప్రకారం ధ్రువీకరణ పత్రాలన్నీ ఇస్తే బ్యాంకులు పంట రుణాలను వెంటనే ఇస్తాయి. అన్ని పత్రాలను సమర్పించినా పంట రుణాలను ఇవ్వడంలో జాప్యం చేస్తే మా దృష్టికి తీసుకురావాలి. సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తాం.రుణాలు పొందిన రైతులు సంవత్సరంలోపు పంట రుణాలను చెల్లించి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ పొందాలి. సంవత్సరం దాటితే ప్రభుత్వం ఇచ్చే రాయితీలను కోల్పోవాల్సి ఉంటుంది.

టెక్నాలజీ





మీ చేతిలోనే

సీసీ కెమెరా..!


- స్మార్ట్‌ఫోన్‌ను కెమెరాగా మార్చుకునే అవకాశం
- ప్రత్యేక యాప్‌లతో సీసీ రికార్డింగ్

మెట్‌పల్లి: ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో స్మార్ట్‌ఫోన్ లేనిదే ఏ పని కావడం లేదు. ప్రతి ఇంట్లో స్మార్ట్‌ఫోన్లు దర్శనమిస్తుంటాయి. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ సహకారంతో ప్రస్తుతం స్మార్ట్‌ఫోనే సీసీ కెమెరాగా కూడా ఉపయోగ పడుతున్నాయి. అరచేతిలో ఇమిడిపోయే స్మార్ట్‌ఫోన్‌తో మీ ఇంటి వద్ద, ఇంట్లో ఏం జరుగుతుందో చూసుకునే అవకాశాన్ని స్మార్ట్‌ఫోన్లు కల్పిస్తున్నాయి.నేరాల నియంత్రణ కు, పలు కేసుల పరిశోధనలో కీలకంగా మారుతున్న సీసీ కెమెరాలను బిగించడానికి సుమారు రూ. 50 వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే ఇటీవల వచ్చిన పలు ప్రత్యేక ఆండ్రాయిడ్ యాప్‌ల ద్వారా కేవలం రెండు స్మార్ట్‌ఫోన్లు మన చేతిలో ఉంటే ఇంట్లో సీసీ కెమెరా ఉన్నట్లే. ఈ అరుదైన టెక్నాలజీపై 'ఆంధ్రజ్యోతి' అంది స్తున్న ప్రత్యేక కథనమిది.



తక్కువ ఖర్చుతో సీసీ కెమెరా ఏర్పాటు...

రెండు ఆండ్రాయిడ్ ఫోన్లు మన వద్ద ఉంటే ఇంట్లో సీసీ కెమెరా ఏర్పాటు చేసుకునే అవకాశముంది. ఇందుకు రెండు బ్రాండెడ్ స్మార్ట్‌ఫోన్‌లను కొనుగోలు చేయాలి. ప్రత్యేక యాప్ ద్వారా కాస్త తక్కువ ఖర్చుతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవచ్చు. దీంతో ఖర్చు ఆదాకావడంతో పాటు సొంతంగానే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నామన్న అనుభూతి కలుగుతుంది.





కావాల్సినవి రెండు స్మార్ట్‌ఫోన్లు..

ఇంట్లో ప్రత్యేక సీసీ కెమెరాల అవసరం లేకుండానే స్మార్ట్ ఫోన్‌నే సీసీ కెమెరాగా వినియోగించే అవకాశముంది. ముందుగా రెండు స్మార్ట్ ఫోన్‌లలో 'ఫ్రీ వైఫై కెమెరా' ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఒక ఫోన్‌ను రిసీవర్‌గా, మరో ఫోన్‌ను రికార్డర్‌గా సెట్ చేసు కోవా లి. రిసీవర్‌గా ఉన్న ఫోన్‌ను వెంట ఉంచుకొని,రికార్డర్‌గా సెట్ చేసిన స్మార్ట్‌ఫోన్‌ను ఇంట్లో అన్ని కనిపిస్తూ రికార్డ్ అయ్యే విధంగా ఏర్పాటు చేయాలి. ఇప్పుడు మనం సెట్ చేసిన రికార్డర్ అక్కడ జరుగుతున్న దృశ్యాలను రికార్డ్ చేస్తూ మన రిసీవర్ ఫోన్‌కు ఎప్పటికప్పుడు చూపుతుంది. ఈ సింపుల్ టెక్నాలజీతో మన ఇంట్లో జరిగే విషయాలన్నీ ఇట్టే తెలుసుకోవచ్చు.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకుఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4) ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6) మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటి గంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం 4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన,ధర్మధర్శనం.
9) సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.



10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం,కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

పీఈటీలకు పదోన్నతి కల్పించాలి

- జిట్టబోయిన శ్రీను, పీఈటీ యూనియన్ జిల్లా ఈసీ మెంబర్

వెల్గటూర్: ప్రస్తుతం ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న పీఈటీలను ప్రభుత్వం పీడీలుగా పదోన్నతి కల్పించాలి. ప్రతీ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలి. విద్యార్థులు ఇతర ప్రదేశాలకు ఆటలు ఆడడానికి వెళ్లడానికి రవాణా భత్యం చెల్లించాలి. అందుకుగాను పాఠశాలకు ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేయాలి. ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం సైన్స్ ల్యాబ్, లైబ్రరీలకు నిధులు కేటాయిస్తున్నట్లుగానే ప్రతీ సంవత్సరం ప్రభుత్వం ఆటల నిర్వహణకు నిధులు కేటాయించాలి. అన్ని శాఖలలో నియామకాలకు క్రీడాకారులకుఉన్న రెండుశాతం రిజర్వేషన్ జీవోను ప్రభుత్వం అమలు చేయాలి. జాతీయ స్థాయి క్రీడాకారులకు తగిన పోత్సాహం అందించాలి. ఎస్‌జీఎఫ్ క్రీడలకు నిధులు కేటాయించాలి.



ఉద్యోగి వాయిస్

ఎంఆర్ టీకా వికటించి బాలుడికి అస్వస్థత

మానకొండూర్: ఎంఆర్ టీకా వికటించి బాలుడు అస్వస్థతకు గురైన సంఘటన మానకొండూర్‌లో సోమవారం జరిగింది. మానకొండూర్‌లోని వేద ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థి పొనగంటికి టీకా వేయడంతో అస్వస్థతకు గురయ్యాడు. సమాచారం తెలుసుకున్న డాక్టర్లు సంఘటనా స్థలానికి చేరుకొని బాలుడికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

తెలుగు మహిళా జిల్లా కార్యవర్గం నియమకం

కరీంనగర్ టౌన్: తెలుగు మహిళా జిల్లా కార్యవర్గాన్ని ఆ విభాగం జిల్లా అధ్యక్షురాలు తీట్ల ఈశ్వరి సోమవారం ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ ఆమోదంతో తెలుగు మహిళ జిల్లా నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా మల్యాల మంజుల (మానకొండూర్), మంచాల వనిత (హుజురాబాద్), గుండా లక్ష్మి (చొప్పదండి); మేకల మాధవి (కరీంనగర్), దేవునూరి రాధ (హుజురాబాద్), వేల్పుల గంగ (మానకొండూర్), తాళ్లపల్లి పద్మ (కరీంనగర్)ను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా మాడాడి లక్ష్మి (హుజురాబాద్), కంకణాల సులోచన (చొప్పదండి), కార్యనిర్వాహక కార్యదర్శులుగా బొద్దు గంగమ్మ, గంగిపల్లి సుజాత (కరీంనగర్), పంజాల రాజకుమారి (హుజురాబాద్), కీసర లక్ష్మి (మానకొండూర్), నాయిని రాజమల్లమ్మ (కరీంనగర్), వన్య లక్ష్మి (హుజురాబాద్), బీరెడ్డి పుష్పలత (చొప్పదండి), కార్యదర్శులుగా దూలం దేవేంద్ర (మానకొండూర్), మడక జయ (కరీంనగర్), వడ్లకొండ కేదారమ్మ (హుజురాబాద్), తాటికొండ స్వరూప (చొప్పదండి), గంగాధర మల్లమ్మ (కరీంనగర్), కొమ్ముల అరుణారెడ్డి (చొప్పదండి), పర్ర పల్లి వనమాల (హుజురాబాద్)లు నియమితులయ్యారు. అధికార ప్రతినిధులుగా జవ్వాజి పుష్ప (చొప్పదండి), దూస స్వాతి (కరీంనగర్); మే కల అనసూర్య (హుజురాబాద్), చిన్నం లత (మానకొండూర్), ప్రచార కార్యదర్శిగా కత్తి సుజాత (మానకొండూర్), కోశాధికారిగా గోపు సరిత (మానకొండూర్), కార్యవర్గ సభ్యులుగా జవ్వాజి లక్ష్మి (చొప్పదండి); తాహెర్ ఉన్నీసా (హుజురాబాద్), పరుపతి ఓదమ్మ (చొప్పదం డి), కూనమల్ల లక్ష్మి (కరీంనగర్), ఆరెళ్ల అనురాధ (హుజురాబాద్); దామెర పద్మ (కరీంనగర్), ఎలవేణి వెంకటమ్మ (మానకొండూర్); అస్తపురం లక్ష్మి (కరీంనగర్), దూరవెల్లి సుజాత, ఆకుల కనకలక్ష్మి, రేండ్ల ప్రమీల, అల్లాడి అనురాధ, మారెవెల్లి మధునమ్మ, కాల్వ నివేదితారెడ్డి, మారెవెల్లి సమ్మక్క, దూడపాక మధునమ్మ, ప్రమీల (హుజురాబాద్), గాజర్ల కవిత, గొరె తార, (కరీంనగర్), ఆరె పల్లి లింగవ్వ (మానకొండూర్); పంజాల లక్ష్మి, సంగీత (మానకొండూర్), లను నియమించినట్లు ఈశ్వరి తెలిపారు.

గణపతి మండపాల నిర్వాహకులు
విద్యుత్ కనెక్షన్లు పొందాలి

గణేశ్‌నగర్: గణపతి మండపాల నిర్వాహకులు అనధికార విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, నిర్వాహకులందరు అధికారికంగా తాత్కాలిక కనెక్షన్లు పొందాలని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) ఎస్‌ఈ మాధవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 కిలో వాట్ కొసం రూ. 1406 చెల్లించాలని 1 కిలో వాట్ నుంచి 1.5కిలో వాట్ వరకు రూ. 2085లు, 1.5కిలోవాట్ నుంచి 2కిలో వాట్ వరకు రూ. 2725, 2కిలో వాట్లపైన రూ. 4151 చెల్లించాలన్నారు. ఆపైన లోడ్ ను బట్టి చెల్లించాల్సి ఉంటుందన్నారు.

నిర్వాహకులపైన తెలిపిన చార్జీలను ముందుస్తుగా చెల్లించి కనెక్షన్ పొందాలని తెలిపారు. చిన్న మండపాల నిర్వాహకులు వారి లోడ్‌ను బట్టి ఎఈ సూచనల ప్రకారం తక్కువ మొత్తం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

జాతీయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ టౌన్ : జిల్లాలోని 6 నుంచి 18 సంవత్సరాల్లోపు ధైర్య సాహసాలు ప్రదర్శించిన బాలబాలికలను జాతీయ అవార్డు(2017)తో కేంద్ర ప్రభుత్వం సత్కరించనుందని మహిళా వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ ధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

2016 జూలై 1 నుంచి 2017 జూన్ 30 మధ్య జరిగిన సంఘటనలు అవార్డులకు పరిశీలించబడునని పేర్కొన్నారు. నమూనాలో సంబంధిత డాక్యుమెంట్లు, ఫోటోలతో కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో సెప్టెంబర్ 2వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. వివరాలకు 0878- 2244332, 2244050 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆంధ్రజ్యోతి
4
కరీంనగర్
మంగళవారం 22 ఆగస్టు 2017

శాతవాహన యూనివర్సిటీకి వీసీని నియమించాలి

సుభాష్‌నగర్: శాతవాహన యూనివర్సిటీకి వైస్ చాన్స్‌లర్‌ను నియమించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె నగేష్ డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీకి తక్షణమే పాలకమండలిని నియమించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలోని ఫార్మసీ కోర్సుకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు లేకపోవడం వల్ల వందలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

చిరువ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు

● పునరావాసం కల్పించి దుకాణాలను తొలగించండి ● బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు

కరీంనగర్ టౌన్: నగరంలోని రోడ్ల పక్కన చిరువ్యాపారాలు చేసుకొంటున్న పేదలను మున్సిపల్, పోలీసు సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారిని ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి పి.సుగుణాకర్‌రావు హెచ్చరించారు. సోమవారం నగర చిరువ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఠాకూర్ తిరుమల్‌సింగ్ ఆధ్వర్యంలో చిరువ్యాపారులు చేపట్టిన చలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సుగుణాకర్‌రావు మాట్లాడుతూ రోడ్ల పక్కన పండ్లు, కూరగాయలు, కొబ్బరిబొండాలు, తిరుబండాల దుకాణాల వంటి చిరువ్యాపారుల దుకాణాలను తొలగించే ముందు వారికి పునరావాసం చూపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్ట్రీట్ వెండర్స్ లైవ్లీ వుడ్ ప్రొటెక్షన్ యాక్టు 2014 ప్రకారంగా విధిగా చిరువ్యాపారులతో టౌన్ వెండింగ్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఆ తర్వాత నగరాన్ని జోన్లుగా విభజించి చిరువ్యాపారులకు భరోసా, భద్రత కల్పించాల్సి ఉంటుందని అన్నారు. నగరంలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రహరీగోడల వద్ద, తదితర ప్రాంతాల్లో ప్రభుత్వం వాణిజ్య సముదాయాలను నిర్మించి చిరువ్యాపారులకు తక్కువ అద్దెతో పునరావాసం కల్పించాలని, అప్పటి వరకు వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కన్నెబోయిన ఓదెలు, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి మల్లేశ్‌యాదవ్, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, కల్లెపల్లి అశోక్, మునీర్, శివారెడ్డి, నర్సింహారెడ్డి, రాజయ్య, సీతాలక్ష్మి, యూసుఫ్, శంకరయ్య, వీరరాజు, పాషా, మతిన్ పాల్గొన్నారు.


ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సుగుణాకర్‌రావు

బ్యానర్లను విధిగా తెలుగు భాషలో రాయించాలి

టవర్‌సర్కిల్: ప్రభుత్వ కార్యక్రమాల్లో వాడే బ్యానర్లను విధిగా తెలుగు భాషలో రాయించాలని తెలంగాణ జనసత్తా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ముదుగంటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆదివారం విద్యార్థుల మెరిట్ అవార్డుల ప్రదానం బ్యానర్‌ను ఇంగ్లీష్‌లో రాయడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలుగు భాషకు ప్రాముఖ్యతనిచ్చి బ్యానర్లను తెలుగు భాషలోనే రాయించాలని కలెక్టర్‌ను కోరారు.

జాతీయ కరాటేలో పారమిత విద్యార్థికి రజతం


ఓంకార్‌ను అభినందిస్తున్న అధికారులు

కరీంనగర్ స్పోర్ట్స్: కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇండిపెండెన్స్ కప్ జాతీయ కరాటే పోటీలలో జిల్లా కేంద్రంలోని పారమిత పాఠశాల విద్యార్థి ఆర్ ఓంకార్ జయస్వ రూప్ (5వ) రజత పతకాన్ని సాధించాడు. సబ్‌జూనియర్ కేటగిరిలో పాల్గొన్న అతడు కటాస్ విభాగంలో రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడని పాఠశాల ప్రిన్సిపాల్ పి ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పారమిత సంస్థల చైర్మన్ ఈ ప్రసాదరావు, సీజీఎం వినోద్‌రావు అధికారులు అనూకర్‌రావు, రశ్మిత, కె హన్మంతరావు, పి ప్రశాంత్, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ పతక విజేతకు కేంద్రమంత్రి అభినందన



ఓంకార్‌ను అభినందిస్తున్న అధికారులు

కరీంనగర్ స్పోర్ట్స్: ఢిల్లీలోని తలకటోర ఇండోర్ స్టేడియంలో 11, 12, 13 తేదీలలో జరిగిన క్యాయ్ జాతీయ కరాటే పోటీ లో బంగారు పతకం సాధించిన బి నిఖిలేష్‌ను కేంద్ర మంత్రి నిరంజన్‌జ్యోతి ప్రశంసా పత్రంతో అభినందించారు. జిల్లా కేంద్రంలోని కాంటినెంట ల్ షోటోకాన్ కరాటే డో ఇండియా అకాడమీకి చెందిన నిఖిలేష్ జాతీయ పోటీల్లో సబ్ జూనియర్ క్యాటగిరిలో కుమిటీ విభాగంలో బంగారు పతకం సాధించాడు. నిఖిలేష్ తల్లిదండ్రులు బొడ్డ గీతారాణి, శ్రీనివాస్, సీఎస్‌కెఐ ఇండియా చీఫ్ ఈ శ్రీనివాస్, కార్యదర్శి మాడుగుల ప్రవీణ్, కోశాధికారి వంగల శ్రీధర్, ఆర్ ప్రసన్నకృష్ణ అతనిని అభినందించారు.

రేపు దాస్యం వెంకటస్వామి పురస్కార ప్రదానోత్సవం

కరీంనగర్ కల్చరల్: ప్రముఖ విమర్శకులు, కవి, రచయిత దాస్యం సేనాధిపతి తన తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసి దాస్యం వెంకటస్వామి స్మారక సమైక్య సాహితీ కవితా పురస్కారం 2017కు గాను ప్రముఖ కవి మౌనశ్రీ మల్లిక్‌కు 23న ప్రదానం చేస్తున్నట్లు పురస్కార కమిటీ కన్వీనర్ దాస్యం సేనాధిపతి, సమైక్య సాహితీ అధ్యక్ష, కార్యదర్శులు మాడిశెట్టి గోపాల్, కెఎస్ అనంతాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ముకరంపుర లోని వాగేశ్వరి కళాశాలలో సాయంత్రం 5 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. అతిథులుగా డాక్టర్ గండ్ర లక్ష్మణ్‌రావు, గాజుల రవీందర్, ఎ గజేందర్‌రెడ్డిలు హాజరు కానున్నారని, పుస్తక పరిచయం డాక్టర్ కలువకుంట రామకృష్ణ చేయనున్నారని వివరించారు.

'డిగ్రీలో డిటెన్షన్ విధానం రద్దు చేయాలి'

టవర్‌సర్కిల్: రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీలో డిటెన్షన్ విధానం తీసుకవస్తుందని, దీనిని వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి పులి రాకేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డిటెన్షన్ విధానం అమలులోకి వస్తే ఇకపై డిగ్రీలో పై తరగతికి వెళ్లాలంటే తప్పకుండా తగినన్ని మార్కులు సాధించాలని లేదంటే మళ్లీ అదే తరగతి చదవాల్సిన పరిస్థితి ఏర్పడనుందని తెలిపారు.

టీఆర్ఎస్ నేతల విభేదాలతో కుంటుపడుతున్న నగర అభివృద్ధి


సమావేశంలో మాట్లాడుతున్న గందె మాధవి

● రూ.100 కోట్లను మున్సిపాలిటీ ద్వారానే ఖర్చు చేయాలి
● టీపీసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి మాధవి

కరీంనగర్ టౌన్: టీఆర్ఎస్ నేతల మధ్య ఉన్న అంతర్గత విభేదాలతో నగరంలో అభివృద్ధి కుంటుపడుతున్నదని టీపీసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి గందె మాధవి ఆరోపించారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాటాడారు. ఎమ్మెల్యే, మేయర్ విభేదాలతో కార్పొరేషన్‌కు రావాల్సిన 100 కోట్ల రూపాయల నిధులను ఇతరశాఖలకు మళ్లించారని, వాటిని మున్సిపాలిటీ ద్వారానే ఖర్చు చేయాలని ఆమె అన్నారు. వెంటనే బల్దియా సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేసి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 100 కోట్ల ప్రజాధనంపై 50 మంది కార్పొరేటర్లతో చర్చించకుండా కేవలం టీఆర్ఎస్ కార్పొరేటర్లతో మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం విభజించి పాలించడమేనని, ఇది పాలకవర్గ హక్కులను కాలరాయడమేనని ఆరోపించారు. మూడేళ్ల టీఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని దుయ్యబట్టారు. అనంతరం మాజీ కార్పొరేటర్ వాల రమణారావు మాట్లాడుతూ టీఆర్ఎస్ నేతలకు ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల నాణ్యత, జాప్యంతో ప్రజలు పడుతున్న అవస్థలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు వైద్యుల అంజన్‌కుమార్, గందె మహేష్, జువ్వాడి నిఖిల్ చక్రవర్తి, ఆకుల రాము, పోతారం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థి సంఘం కార్యవర్గం

సుభాష్‌నగర్: గిరిజన విద్యార్థి సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంథల్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికైనా కేసీఆర్‌కు జనాభా ప్రకారం రిజర్వేషన్ పెంచి ఉద్యోగాలు భర్తీ చేయాలని, కరీంనగర్‌లో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడిగా బాదవత్ భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుగులోతు నవీన్, జిల్లా ఉపాధ్యక్షులుగా మదన్, కార్తీక్, జిల్లా కార్యదర్శిగా గుగులోతు రవీందర్, జిల్లా కార్యకర్తలుగా అంజి, బిక్షపతి, సంజీవ్, ఇస్లావత్ గంగా నాయక్‌లను ఎన్నుకున్నారు.

టీమాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ

టవర్‌సర్కిల్: సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక(టీమాస్ ఫోరం) స్టీరింగ్ కమిటీని ఆదివారం ఆయా సంఘాల నుంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా స్టీరింగ్ కమిటీలో సుంకరి సంపత్, గుడికందుల సత్యం, జి భీమాసాహెబ్, వరాల రవికుమార్, ఎన్నం ప్రకాశ్, కాటికె రాజమౌళి, మేడి రాజవీరు, వసీం అహ్మద్, పాస్టర్ విన్సెంట్ లూయిస్, బండారి శేఖర్, గొర్రె రాజయ్య, కొత్తకొండ శ్రీనివాస్, మొగిలి శ్రీనివాస్, మాడిశెట్టి భాగ్యలక్ష్మి, జక్కం సంపత్‌తోపాటు ఆయా సంఘాల నుంచి 85 కార్యవర్గం, 134 మందితో కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాన్‌వెస్లీ పేర్కొన్నారు.

'తపాలా సేవలకు అంతరాయం లేదు'

టవర్‌సర్కిల్: గ్రామీణ డాక్ సేవకుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న నేపథ్యంలో తపాలా సేవలకు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు పోస్టల్ సూపరింటెండెంట్ జె పండరీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఖాతాదారులు, ప్రజలు తమ గుర్తింపు కార్డులు చూపించి వారి పిన్‌కోడ్ ఉన్న సబ్ పోస్టాఫీస్‌ల ద్వారా వచ్చే రిజిస్టర్ పోస్టులు, స్పీడ్ పోస్టులు ఆయా సబ్ పోస్టాఫీసుల వద్ద బట్వాడా పొందవచ్చన్నారు. తపాలాశాఖలో ఎస్బీ, ఆర్డీ, టీడీ, ఎస్ఎస్‌వై వంటివి ఆన్‌లైన్ చేసినట్లు, ఖాతాదారులు పోస్టాఫీసులో జమ చేసుకోవాలని తెలిపారు. ఏమైనా అసౌకర్యం జరిగితే పోస్టల్ సూపరింటెండెంట్ నెంబర్లలో 0878-2240090, 0878-2232490లో తెలుపాలని సూచించారు.

చివరి శ్రావణ సోమవారం విశేష పూజలు

కరీంనగర్ కల్చరల్: శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శివాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. కమాన్ రోడ్‌లోని రామేశ్వరాలయంలో అమర్‌నాథ్ మంచు లింగాకృతిలో శివలింగాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక అభిషేక, అర్చనలు జరిపారు. కార్యక్రమంలో ప్రధానఅర్చకుడు పురుమల్ల శ్రీనివాసశర్మ, ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వరశర్మ, చల్లా మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. పాతబజార్ శివాలయంలో, భగత్‌నగర్ భవానీ శంకరాలయంలో, శివపంచాయతనం కలిగిన అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరుగగా భక్తుల శివనామస్మరణలతో ఆలయాలన్నీ మార్మోగాయి. మరోవైపు భక్తులు ఇళ్లలో శ్రావణ సోమవార జ్యోతి పెట్టుకున్నారు. ఉపవాసాలు పాటిస్తూ ఆధ్యాత్మికతతో గడిపారు.


అమర్‌నాథ్ మంచులింగాకృతిలో శివలింగం

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

● సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్

టవర్‌సర్కిల్: భవన నిర్మాణ కార్మికుల సమస్యల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు యు శ్రీనివాస్, బీసీ డబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, మల్లారెడ్డి, లింగారెడ్డి, రవి, సమ్మయ్య, మల్లేశ్, కొంరయ్య, జగదీశ్వర్, రాజు, లక్ష్మన్, సంపత్, సదానందం, రాజేశ్, పాల్గొన్నారు.

మా పెన్షన్లు మా గ్రామంలోనే ఇవ్వాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన

ఇల్లందకుంట: ప్రతి నెల అందించే పెన్షన్‌ను మా గ్రామంలోనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన పెన్షన్‌దారులు తహసీల్దార్‌కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సర కాలంగా ప్రతి నెల అందించే పెన్షన్లు బుజూనూర్ గ్రామానికి వెళ్లి తీసుకుంటున్నామన్నారు. అక్కడ పెన్షన్ పంపిణీ చేసే నాగరాజు అనే వ్యక్తి ప్రతి వ్యక్తి దగ్గర రూ.50లు తీసుకోనిదే పెన్షన్ ఇవ్వడం లేదని ఆరోపించారు. వెంటనే నాగరాజును తొలగించి తమ గ్రామంలోని ఊరి వ్యక్తితోని పెన్షన్ డబ్బులు ఇప్పించేలా కృషి చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నయాబ్ తహసీల్దార్ శివశంకర వరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంజెం పీరమ్మ, ఉపసర్పంచ్ సతీష్‌లతో పాటు సుమారు వంద మంది పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

చెరువులకు జలకళ

హుజూరాబాద్: రెండు రోజులుగా కురిసిన వర్షాలకు చెరువు, కుంటల్లోకి 25శాతం మాత్రమే నీరు వచ్చి చేరింది. ఖరీఫ్ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు భారీ వర్షం కురవలేదు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి కొంత మేర నీరు చెరువు, కుంటల్లోకి వచ్చి చేరుకుంది. ఈ సంవత్సరం మొదట్నుంచి ఆరుతడి పంటలకు అనుగుణంగానే వర్షం కురిసింది. వాతావరణ శాఖ నిపుణులు ఈ యేడు సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని ప్రకటనలు జారీ చేయడంతో ఆశపడ్డ అన్నదాతలు పెద్ద మొత్తంలో పంటలు వేసేందుకు సిద్ధమయ్యారు. ఖరీఫ్ మొదట్లో పత్తి, మొక్కజొన్న పంటలు వేశారు. అవి కాస్త కాత దశకు చేరుకున్నాయి. నెల రోజుల క్రితం ఎస్సారెస్పీ ఆయకట్టు కింద రైతులు వరినాట్లు వేశారు. ఎల్ఎండీ నుంచి నీరు వస్తాయని ఆశపడ్డ రైతులు కొంత భూమి కూడా ఖాళీ లేకుండా నాట్లు వేశారు. అడపదడప కురుస్తున్న వర్షాలతో ఇప్పటి వరకు వరి పంట దెబ్బతినలేదు. మెట్టప్రాంతాల్లో మాత్రం పత్తి, మొక్కజొన్న పంటలు ఏపుగా పెరిగాయి. ఈ నెలలో భారీ వర్షాలు కురిస్తేనే పంటలు దక్కనున్నాయి. మండలంలో 85 చెరువు, కుంటలు ఉన్నాయి. ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో చెరువులు నిండలేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



సిర్సపల్లిలోని రాజన్న చెరువులోకి వచ్చిన నీరు

మిషన్ భగీరథ పనులను అడ్డుకున్న నాయకులు

జమ్మికుంట: మిషన్ భగీరథ పనుల్లో భాగంగా పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ రోడ్డులో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును ధ్వంసం చేస్తున్న వారిని సోమవారం కాంగ్రెస్ నాయకులు మొలుగు దిలీప్ అడ్డుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్లను కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు అడ్డదిడ్డంగా ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్అండ్‌బీ అధికారులు పర్యవేక్షణ కొరవడిందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీపతి నరేష్, రవి, శివతో పాటు స్థానికులు బాపయ్య, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోకుండా..పనులు

జమ్మికుంట రూరల్: పట్టణంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా మిషన్ భగీరథ పనులు చేపడుతున్నారని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సాయిని రవి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నగరపంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. నిధుల దుర్వినియోగంను మంత్రి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కమ్మరి శ్యాం, శ్రీకాంత్, అరవింద్, సందీప్, రాజేష్, రాజు, ప్రసాద్, అఖిల్, అనిల్, తేజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం స్టీల్ ప్లేట్లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన మండల విద్యాధికారి దామెర సుధాకర్ మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున 120 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యా కమిటి చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గులాబి రంగు పురుగు నివారణకు... లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి



పత్తి పంటలో పరీక్షలు నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

సైదాపూర్: పత్తికి ఆశించే గులాబి రంగు కాయతొలిచే పురుగు నాశనం చేయడానికి, నివారించడానికి లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని ఎంఏవో శ్రీలత రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని ఆకునూర్, ఎక్లాస్‌పూర్, బొమ్మకల్, ఎలబోతారం గ్రామాలలోని పంటలలో వ్యవసాయాధికారులు ఆత్మ పథకం ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎంఏవో శ్రీలత మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో 19, 421 ఎకరాల పత్తి పంటను రైతులు సాగు చేయగా ఈ సంవత్సరం మొదటి దశలోనే గులాబి రంగు ఆశించి రైతులను నష్ట పరుస్తున్నట్లు తెలుస్తున్నదన్నారు. గులాబి రంగు ఉధృతిని తెలుసు కునేందుకు రైతులు ఎక రానికి 4-8 లింగాకర్షకా బుట్టలను ఏర్పరుచుకోవాలన్నారు. బుట్టలలో వరుసగా 3 రోజులపాటు ఏడు లేద ఎనిమిది రెక్కల పురుగులు గమనించిన లేదా 10 శాతం గుడ్డి పూలు లేద 10శాతం పురుగు ఆశించిన కాయలు గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

● **సస్యరక్షణ చర్యలు**

- ముందుగా గుడ్డి పూలను ఏరి నాశనం చేయాలి.
- అనంతరం క్వినాల్‌ఫాస్ 2.0 ఎంఎల్ లేదా థయోడికార్బ్ 1.5 గ్రామ్ లేదా పొడినోఫాస్. ఎంఎల్ లేదా క్లోర్‌పైరిఫాస్. ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చే యాలి.

పత్తి చేనులో గులాబీ రంగు పురుగు

ఇల్లందకుంట: పత్తి చేనులో గులాబీ రంగు పురుగు నివారణ కోసం లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని వ్యవసాయాధికారిణి గుర్రం రజిత అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలో పత్తి చేను క్షేత్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గులాబీ రంగు పురుగు లేత ఆకుల కింది భాగాన, లేత కాయలపైన గుడ్లను విడివిడిగా 150 -200వరకు పెడుతుందన్నారు. గుడ్ల నుంచి పొదగబడిన పిల్ల పురుగులు పువ్వు మొగ్గలోకి తొలుచుకొని పోయి లోపలి పదార్థంను తిని గుడ్డి పువ్వులుగా మారుస్తాయన్నారు. గులాబీ రంగు కాయ తొలుచు పురుగులను నివారించడానికి ఒక ఎకరం పత్తి చేనులో 50 మీటర్లకు ఒక్కటి చొప్పున లింగాకర్షణ బుట్టలను ఏర్పా టు చేసుకోవాలని సూ చించారు. ఈ బుట్టలు గులాబీ రంగు పురుగులను నశింపజేయడానికి ఎంత గానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో తిరుపతి, రైతులు, దేవేందర్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హరితహారం

హుజూరాబాద్ రూరల్: మండలంలోని కేసీ క్యాంపులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్ మల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దమ్మక్కపేట సర్పంచ్ మెరుగు కొండాల్‌రెడ్డి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లను కాపాడుకుంటేనే భవిష్యత్ ఉంటుందని, వర్షాలు సకాలంలో కురువాలంటే, ప్రకృతి సమతుల్యత ఉండాలన్నా చెట్లే ఆధారమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ జయప్రకాశ్, అధ్యాపకులు శ్యాంసన్, ఇందిరాదేవి, రహీమొద్దీన్, శ్యామలాదేవి, రాజ్‌కుమార్, స్వరూపరాణి, హరిప్రసాద్, కుమారస్వామి, శ్రీధర్, వెంకన్న, సోమన్న, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

జమ్మికుంట రూరల్: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని జనతాదళ్ సెక్యూలర్ పార్టీ జేడీ పట్టణ కమిటి నాయకులు సోమవారం ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఎంతో మంది త్యాగాల ఫలితం వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని తెలిపారు. ఉద్యమ సమయంలో తెలంగాణ విమోచన దినాన్ని జరుపాలని ఎన్నో సార్లు మాట్లాడిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రాకేష్, విజయ్, రఫి, తదితరులు పాల్గొన్నారు.

వీణవంకలో :

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్య మ సమయంలో రాష్ట్రం ఏర్పడితే అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి మాట మార్చారని వారన్నారు. కార్యక్రమం లో మండల అధ్యక్షుడు బత్తిని నరేష్‌గౌడ్, హరీష్, రాజేందర్, దామోదర్, ఆదిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవాలయంలో మహన్యాస రుద్రాభిషేకం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

హుజూరాబాద్ రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామంలోని మహాదేవాలయం శివాలయంలో శ్రావణమాసం చివరి సోమవారం రోజున ఆలయంలో మహన్యాస రుద్రాభిషేకం, రుద్రహోమంలు అర్చకులు బస్వాంగిమఠం శంకరయ్య, రంగచార్యులుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పొలాల అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయంనకు వచ్చి రుద్రాభిషేకం, రుద్రహోమం కార్యక్రమాలలో పాల్గొని గ్రామదేవతలను పూజించారు. ఈ పూజలు చేస్తే ఆయురారోగ్యాలు, ధనం, సంపత్ క లిగి, ఎలాంటి దోషాలు ఉన్న తొలగిపోయి సుఖసంతోషాలతో ఉంటారని అర్చకులు పేర్కొన్నారు. కార్యక్రమం లో మహిళలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూలీలు దొరకక రైతుల ఇక్కట్లు..



కలుపు తీస్తున్న మహిళలు

సైదాపూర్: సకాలంలో వర్షాలు కురువడంతో సంతోషించిన రైతు పత్తి, వరి సాగుకు సిద్ధమై సాగు చేస్తున్నారు. పత్తి కలుపుకు రావడం, వరి నాటు వేసేందుకు సిద్ధం కాగా రెండు ఒకేసారి రావడంతో కూలీలు దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రైతులు కూలీలను చుట్టూ పక్కల గ్రామాల నుంచి తీసుకురావడం జరుగుతుంది. అదును చూసి కూలీలు అమాంతం కూలీ రేట్లు పెంచడంతో రైతులు చేసేదేమి లేక వారు అడిగినంత కూలీ ఇచ్చి తీసుకురావాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు నాలుగైదు రోజుల నుంచి వర్షం కురియడంతో పత్తి చేలల్లో గడ్డి పెరిగిపోయింది. చేలల్లో చూస్తే పత్తి మొక్కల కన్నా గడ్డి ఎక్కువ కనబడ డంతో రైతులు కూలీలకు ఎక్కువ రేటు ఇచ్చి తీసుకొస్తున్నారు. మండలంలో 19,280 ఎకరాలలో పత్తి, 825 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేయగా దాదాపుగా 3వేల ఎకరాల వరి సాగుకు రైతులు సిద్ధమయ్యారు. ఇటు పత్తి కలుపు అటూ వరి నాటు ఒక్కేసారి రావడంతో కూలీలు ఎక్కువ కూలీ డబ్బులు ఇచ్చే వారి వైపు మొగ్గు చూపుతున్నారు. పత్తి కలుపును దాదాపుగా రూ. 230 నుంచి 250వరకు, వరి నాటుకు రూ.300 వరకు కూలీ రేట్లు పెరుగగా ఇతర గ్రామాల నుంచి కూలీలను తీసుకువస్తే అదనంగా ఆటో ఛార్జీ ఒక్క కూలీకి రూ. 50లు పడుతుంది. అంటే కలుపుకు ఒక్క కూలీకి రూ. 280నుంచి రూ. 300వరకు నాటుకు రూ.350వరకు ఖర్చు అవుతుంది. దీంతో రైతులకు అ దనంగా భారం పడడంతో ఆవేదన చెందుతున్నారు. కొన్ని గ్రామాలల్లో ఇదే సమయంలో ఉపాధి హమీ పని చేస్తుండంతో కూలీలు దానివైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో రైతులకు కూలీల కరువు ఏర్పడి తీవ్ర కలత చెందుతున్నారు. ప్రభుత్వం రైతుల కష్టాలను గుర్తించి తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

రైతు పోరాటాలకు సిద్ధం అవ్వాలి : ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షుడు గణేష్

గణేశ్‌నగర్: రైతు పోరాటాలకు సిద్ధం కావాలని ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షుడు మోర గణేశ్ పిలుపునిచ్చారు. సోమవారం లోయర్ మానేరు డ్యాంపై సెప్టెంబర్ 9న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న జాతీయ రైతు న్యాయ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల సమస్యల పరిష్కారం జాతీయ రైతు న్యాయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నెలవేని రమేశ్, కల్వల శ్రీనివాస్, ఎండీ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న వినాయక మండపాలు

- కలకత్తా, రాజస్థానీ డెకొరేషన్‌లు
- కార్మికులకు ఉపాధి

కరీంనగర్ కల్చరల్: వినాయక నవరాత్రుల్లో భాగంగా జిల్లా కేంద్రంలో విఘ్నేశ్వర మండపాలు ముస్తాబవుతున్నాయి. 25న వినాయక చవితి పర్వదినం కాగా ఐదారు రోజులుగా జిల్లా అంతటా మండపాల శోభ సంతరించుకుంది. గురువారం వరకు పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరగనున్నాయి. వెదురుబొంగులు, తడకలు, తాడిపత్రితోపాటు వర్షం, ఎండ తాకిడిని తట్టుకునేందుకు నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరోవైపు కలకత్తా, రాజస్థానీ కార్మికులు, కళాకారుల ప్రత్యేక అలంకరణలు ముచ్చట గొలుపనున్నాయి. పలువురు కార్మికులు ఆయాప్రాంతాల నుంచి వచ్చి కొన్ని రోజులుగా నిర్మాణ పనుల్లో నిమగ్నమయ్యారు. పీట్ల ప్రమాణాన్ననుసరించి ఒక్కో మండప నిర్మాణానికి 20 వేల నుంచి 80 వేల రూపాయల వరకు ధర పలుకగా, పోటీతత్వంతో భక్తులను ఆకర్షించే రీతిలో మండపాలు రూపుదిద్దుకుంటున్నాయి. కార్మికులకు కూడా మంచి ఉపాధి దొరుకుతుండడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విద్యుద్దీపాలంకరణలు, విశేష ఏర్పాట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. ఆలయాల్లో సైతం వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి 15 ఫీట్ల వరకు మట్టి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులను ప్రతిష్ఠించనున్నట్లు నిర్వాహకులు చెబుతుండగా మండపాల సంఖ్య కూడా పెరుగనుంది. భారీ విగ్రహాలతోపాటు భక్తులు కూర్చొని పూజలు నిర్వహించేందుకు వీలుగా అన్ని హంగులతో ఏర్పాట్లతో మండపాలు నిర్మించగా ఆయా వీధులకు, ఆలయాలకు పండగ కళ వచ్చేసింది. స్థానిక కార్మికులతోపాటు పలు ప్రాంతాల కార్మికులు, యజమానులు, నిర్వాహకులు శ్రమించి సినీ సెట్టింగులను మరపించే రీతిలో కళాత్మకంగా తయారు చేసుకుంటున్నారు. మండపాల ఏర్పాటు నిర్మాణంలో భక్తుల్లో, సందర్శకుల్లో ఒకింత ఉత్సాహం ఉత్కంఠ నెలకొంది. సుందర మండపాల్లో కనులకు పసందైన విగ్రహాలు అలరించనున్నాయి.



గోదాంగడ్డలో ముస్తాబైన గణేశ్ మండపం



కశ్మీర్‌గడ్డ మైసమ్మ చెట్టు వద్ద గణేశ్ మండపం

ప్రీ పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ గడువు పెంచాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: మైనార్టీ ప్రీ పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు గడువు పెంచాలని టీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సయ్యద్ మాజిద్ హుస్సేన్, సయ్యద్ అహ్మద్ హుస్సేన్, మహ్మద్ మాజిద్ అలీ, సయ్యద్ అఫ్జల్, ఆనందం, జాజీవ్, మొయిన్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజించాలి

- టీపీజేఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు వి నరేందర్ రెడ్డి

గణేశ్‌నగర్: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలు పూజించి నవరాత్రోత్సవాలను జరుపుకోవాలని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్(టీపీజేఎంఏ) రాష్ట్ర అధ్యక్షుడు, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి సూచించారు. సోమవారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో తెలంగాణ యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు సత్తినేని శ్రీనివాస్ రూపొందించిన మట్టి గణపతి విగ్రహాలు పూజిద్దాం- పర్యావరణాన్ని కాపాడదాం అనే పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు సత్తినేని శ్రీనివాస్‌తోపాటు జిల్లా ఉపాధ్యక్షుడు ఆరెపల్లి సాయికృష్ణ, తెలంగాణ జాగృతి రాష్ట్ర కో-కన్వీనర్ గందె మాధవి, సేవ మార్గ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు మునిపల్లి ఫణిత, తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతూ పట్టుబడిన రిటైర్డ్ డీఎస్పీ



పేకాట ఆడుతూ పట్టుబడిన వారు

కరీంనగర్ క్రైం: కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో ఒక ఇంటిలో పేకాట ఆడుతున్న రిటైర్డ్ డీఎస్పీతో పాటు పలువురిని కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి పట్టుకున్నారు. రిటైర్డ్ డీఎస్పీ సల్వాజి భూపతిరావుతోపాటు బాలసంకుల రవీందర్‌రావు(ప్రభుత్వ టీచర్), శ్రీగిరి రాంచందర్‌రావు(ఆర్టీసీ కంట్రోలర్), పెంట వెంకటరమణ(ఫంక్షన్‌హాల్ యజమాని)లు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నలుగురి వద్ద నుంచి 20,300 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రెండో టౌన్ పోలీసులకు కేసును అప్పగించారు.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న కొత్త శ్రీనివాస్ రెడ్డి

సుభాష్‌నగర్: మండల స్థాయి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆరు రోజులుగా సమ్మె చేపట్టారు. సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి సమ్మె శిబిరానికి చేరుకొని వారికి మద్దతు తెలిపారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. సమ్మెలో సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్ కుమార్, కార్యదర్శి స్రవంతి, కోశాధికారి శివకృష్ణ, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వేముల కిషోర్, కవిత, అనిల్, శ్రీలత, యాకూబ్, స్వామ్రాట్, వెంకటేశ్, సుకన్య, శైలజ, రమ్య, శారద, జ్యోతి, సతీష్ పాల్గొన్నారు.

కరీంనగర్‌కు చేరుకున్న పాదయాత్ర

కరీంనగర్ కల్చరల్: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి చేపట్టిన పాదయాత్ర సోమవారం కరీంనగర్‌కు చేరుకుంది. కమాన్ చౌరస్తా వద్ద రజక సంఘం నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం న్యూదోబీవాడలో సమావేశం జరిగింది. శ్రీలక్ష్మి మాట్లాడారు. జులై 2న కొత్తగూడెంలో పాదయాత్ర ప్రారంభమైందన్నారు. మడేలేశ్వర రజక సహకార సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తకొండ రాజయ్య, సంపత్ కుమార్, రేణుక, లక్ష్మన్, శ్రీనివాస్, అంజయ్య, సిహెచ్ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ఓదెలు, డి ప్రశాంత్, ఎల్లయ్య, రమేశ్‌బాబు, లింగమూర్తి, రాజు, రవి, సంపత్, భాస్కర్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలి

కరీంనగర్ స్పోర్ట్స్: విద్యార్థులు చదువుతో పాటు ఆట ల్లోను రాణించాలని కళాశాలల ఆర్‌జెడి ఎల్ సుహాసిని అన్నారు. జిల్లా కళాశాలల క్రీడా సమ్మేళ్య ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సైన్స్ వింగ్‌లో జిల్లా స్థాయి కళాశాలల చదరంగం, క్యారమ్స్, షటిల్, టెబుల్‌టెన్నిస్ తదితర పోటీలను, ఎంపికలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై చదరంగం ఆడి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి దాదాపు 120 మంది బాలబాలికలు హాజరై పోటీల్లో పాల్గొన్నారు. పోటీల నిర్వహణను జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్-19 కార్యదర్శి ఈ నాగేశ్వర్‌రావు పర్యవేక్షించారు. విజేతలకు బహుమతులు, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి అయిలయ్య, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కళాశాల ఉపన్యాసకులు సుధాకర్, సత్యనారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఎడవల్లి విజేంద్రరెడ్డి జన్మదిన వేడుకలు

గణేశ్‌నగర్: బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎడవల్లి విజయేంద్రరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం విజయేంద్రరెడ్డి జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గీతాభవన్ చౌరస్తాలో, విజేంద్రరెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. స్థానిక నియో హెల్పింగ్ హ్యాండ్స్ ఆశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోల చందన్‌పటేల్, గుమ్మడి అరుణ్, బద్దం జీవన్‌రెడ్డి, పిట్టల పవన్, చాడ శ్రీనివాస్ రెడ్డి, అభిలాష్, బల్బీర్‌సింగ్, మహ్మమద్ జమాల్, ప్రవీణ్, జితేందర్, రాకేష్, అరుణ్, సాయి, మహ్మద్ బషీర్, సునుగొండ కిషన్, మహేశ్, శ్రీధర్, నర్సింహారెడ్డి, దాదాపు 100 మంది యువసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం

సుభాష్‌నగర్: సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ అన్నారు. సోమవారం గాంధీ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో వయో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్‌లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తాటికొండ భాస్కర్, డాక్టర్ నల్ల దిలీప్, ప్రధానకార్యదర్శి కొత్త ప్రకాశ్, దేవిశెట్టి నవీన్‌కుమార్, నాగమల్ల స్వామి, కళికోట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు సీపీ అభినందనలు

కరీంనగర్ క్రైం: కరీంనగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ తారిపల్లి సత్యనారాయణకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి నగదు రివార్డును అందజేసి అభినందించారు. ట్రాఫిక్ విధుల్లో చాలా చురుకుగా పనిచేస్తున్నందుకుగాను నగదు రివార్డు అందజేశారు. కానిస్టేబుల్ సత్యనారాయణ 1993లో పోలీసుశాఖలో చేరారు. ఇప్పటి వరకు 15కుపైగా రివార్డులు, 2007లో సేవా పతకం, ఒక ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ అశోక్ కుమార్, సిఐలు సదానందం, సీతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- రిటైర్డ్ పోలీసు అసోసియేషన్ కార్యవర్గం

కరీంనగర్ జిల్లా రిటైర్డ్ పోలీసు అధికారుల అసోసియేషన్ నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికయింది. గౌరవ అధ్యక్షుడిగా టి సత్తయ్య, లీగల్ అడ్వైజర్‌గా బి లింగన్న, అధ్యక్షులుగా పి సురేష్‌బాబు, ఉపాధ్యక్షులు ఓ మల్లయ్య, డి భూంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డి జగ్గారెడ్డి, కోశాధికారిగా వి జగన్, అసిస్టెంట్ సెక్రటరీలుగా ఎండీ ముర్తుజా అలీ, కె రాజయ్య, జాయింట్ సెక్రటరీగా కె కైలాసం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె చంద్రయ్య, కార్యవర్గ సభ్యునిగా ఎండీ ఫసియొద్దీన్‌లు ఎన్నికయ్యారు.



సీపీని కలిసిన రిటైర్డ్ పోలీసు అసోసియేషన్ ప్రతినిధులు

తెరపైకి నూతన గ్రామ పంచాయతీలు

తిమ్మాపూర్: నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో తెరపైకి అనేక ప్రతిపాదనలు వస్తున్నాయి. మండలంలో ప్రస్తుతం 20 గ్రామపంచాయతీలుండగా, ఇంకా మూడు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు మెదలయ్యాయి. మండలంలోని అల్గునూర్ గ్రామపంచాయతీ పరిధిలో 14 వార్డులు, 6,500 మంది జనాభా, 4,500 మంది ఓటర్లున్నారు. అల్గునూర్ పరిధిలో 4 కిలోమీటర్ల దూరంలో తమిళ కాలనీ, హుస్సేన్‌నగర్, క్రిస్టియన్‌కాలనీ, వెంకటేశ్వరకాలనీలు ఉన్నాయి. ఈ కాలనీల్లో 1,300 మందికిపైగా ఓటర్లున్నారు. వీరికి ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని డిమాండ్ తెరపైకి రావడంతో అల్గునూర్ గ్రామపంచాయతీలో పాలకవర్గం తీర్మానం కూడా చేసింది. 14 మంది వార్డు సభ్యులకు 12 మంది హాజరయి మద్దతు తెలిపారు. సర్పంచ్ చిందం కిష్టయ్య కూడా మద్దతు తెలిపి తీర్మానం చేశారు. నల్లగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని మక్తపల్లి ఆమ్లెట్ గ్రామాన్ని కూడా గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి తీర్మానం చేశారు. నల్లగొండ గ్రామంలో 3 వేల జనాభా ఉండగా 1,850 మంది ఓటర్లున్నారు. మక్తపల్లెలో 800 మంది జనాభాకు 580 ఓట్లున్నాయి. తిమ్మాపూర్‌లోని మహాత్మానగర్‌ను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉన్నా సాధ్యపడలేదు. ప్రస్తుతం మహాత్మానగర్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాల్సిందేనని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

● ప్రజల ఆకాంక్ష మేరకే..

- దన్నమనేని సునీత, నల్లగొండ సర్పంచ్

ప్రజల ఆకాంక్ష మేరకే వారి అంగీకారంతోనే నూతన గ్రామ పంచాయతీ తీర్మానం చేశాం. దీంతో గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. గ్రామపంచాయతీ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపనున్నాం.

● ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. అల్గునూర్ నుంచి ఒకటి, తిమ్మాపూర్‌లోని మహాత్మానగర్, నల్లగొండలోని మక్తపల్లెను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వచ్చాయి. గ్రామ పంచాయతీ తీర్మానించి, డీపీవోకు పంపిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా.

● ప్రజల సౌలభ్యం కోసమే..

- చిందం కిష్టయ్య, అల్గునూర్ సర్పంచ్



ప్రజల సౌలభ్యం కోసమే కొత్త గ్రామ పంచాయతీ కోసం పాలకవర్గం తీర్మానం చేసింది. ఇందులో క్రిస్టియన్ కాలనీ, తమిళకాలనీ, హుస్సేన్ నగర్, వెంకటేశ్వర కాలనీల్లో దాదాపు 1,300 మంది ఓటర్లున్నారు. కొత్త గ్రామపంచాయతీ ఏర్పాటుకు మద్దతు తెలిపాం. తీర్మానం కాపీని ప్రభుత్వానికి పంపనున్నాం.

● అభివృద్ధిని పట్టించుకోవడంలేదు..

-అయితం మహేశ్, అల్గునూర్ గ్రామస్థుడు



అల్గునూర్ గ్రామ పంచాయతీ నుంచి వెంకటేశ్వర కాలనీ నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ అభివృద్ధిని ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. కరెంట్ బిల్లులు, పింఛన్లకు కూడా నాలుగు కిలోమీటర్లు వెళ్లాల్సిందే. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ, వీధి లైట్లు, పారిశుధ్యం సరిగా లేదు.

● అభివృద్ధి చేసుకునే వీలుంటుంది..

- వరాల నర్సింగం, వార్డు మెంబర్



నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడితే ప్రజలకు సౌలభ్యంగా ఉంటుంది. రెవెన్యూ పరంగా తమిళ, క్రిస్టియన్, వెంకటేశ్వర, హుస్సేన్‌నగర్ కాలనీల ద్వారా ఆదాయం ఎక్కువగానే ఉంటుంది. దీంతో నూతన గ్రామ పంచాయతీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకునే వీలుంటుంది.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

మానకొండూర్: గణేశ్ నిమజ్జనానికి చెరువులో నీటిని నింపాలని మానకొండూర్ పంచాయితీ పాలకవర్గం సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా చెరువులో ఆశించిన మేర నీరు లేదని మానేరు డ్యాం నుంచి కాకతీయ కాలువ ద్వారా చెరువును నింపాలని కలెక్టర్‌కిచ్చిన వినతిపత్రంలో కోరారు. కరీంనగర్‌లోని వందలాది గణేశ్ విగ్రహాలతో పాటు, మండలంలోని అల్గునూర్, మానకొండూర్ మండలంలోని మానకొండూర్, ముంజంపల్లి, శ్రీనివాస్‌నగర్, సదాశివపల్లి గ్రామాలకు చెందిన విగ్రహాలను చెరువులోనే నిమజ్జన చేస్తారని తెలిపారు. మంగళవారం నుంచి నీటిని విడుదల చేసి నిమజ్జనం తర్వాత మరో 15 రోజులు సరఫరా చేయాలని కోరారు. దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని పాలకవర్గం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొల్లం వెంకట్‌స్వామి, మాజీ ఎంపీపీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, వార్డు సభ్యులు గడ్డం సంపత్, గుర్రం కిరణ్, బొజ్జ చంద్రయ్య, రాచకట్ల వెంకట్‌స్వామి, నెల్లి శంకర్ ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మూడు ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత

తిమ్మాపూర్: మండలంలోని రామకృష్ణకాలనీ వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఎల్ఎండీ పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. కానిస్టేబుల్ రాజయ్య, యుగందర్ పట్టుకున్నట్లు ఎల్ఎండీ ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

రవాణా శాఖ అధికారుల దాడులు

తిమ్మాపూర్: రవాణా శాఖ అధికారుల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. సరియైన పత్రాలు లేని తొమ్మిది గూడ్స్, ఆటోలు, ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేశారు. అధిక లోడ్‌తో వెళ్తున్న రెండు ఇసుక లారీలు, ఒక గ్రానైట్, డస్టు, రడిమిక్స్ వాహనాల్ని పట్టుకున్నట్లు కరీంనగర్ ఉపరవాణాధికారి వినోద్‌కుమార్ తెలిపారు.

మహా ధర్నాకు తరలిన నాయకులు

తిమ్మాపూర్: దళితుల మహా ధర్నాకు మడలం నుంచి మాల మహానాడు నాయకులు సోమవారం తరలివెళ్లారు. దళిత, గిరిజన, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా బుధవారం ఢిల్లీలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు మాల మహనాడు జిల్లా అధ్యక్షుడు మేడి అంజయ్య తెలిపారు. వీరిలో మాల మహనాడు మండల నాయకులు మామిడి విద్యాసాగర్, గూడ క మలాకర్, ఎలుక ఆంజనేయులు, దొంత తిరుపతి, లింగం కుమార్, నరేందర్, మహేశ్, కిషన్ ఉన్నారు.

‘వయ్యారి భామ నిర్మూలనపై అవగాహన’

తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్‌లో పొలాస విద్యార్థులు ప్రమాదకరమైన కలుపుమొక్క వయ్యారి భామ నిర్మూలనపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం బీఎస్సీ అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం విద్యార్థులు కలుపు మొక్కల వల్ల కలిగే దుష్ఫలితాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో పొలాస విద్యార్థులు శాలిని, రాజేశ్వరి, అర్చన, రైతులు పాల్గొన్నారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా సంతోష్

తిమ్మాపూర్: బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా అల్గునూర్‌కు చెందిన తొర్తి సంతోష్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కేతిరెడ్డి అంజిరెడ్డి, పొన్నం అంజయ్య, ఎండీ ముస్తపా, అనిల్, మహేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



తొర్తి సంతోష్ (ఫైల్)

ఖేల్ భారత్ క్రీడల్లో శ్రీచైతన్య జట్టు ప్రతిభ

తిమ్మాపూర్: మండలంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ విద్యార్థులు పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ శత జయంతి ఉత్సవ క్రీడల్లో పాల్గొని బహుమతి పొందడం హర్షదాయకమని శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి సోమవారం అన్నారు. శ్రీచైతన్య ఇంజనీరింగ్ విద్యార్థులు ఖేల్ భారత్ క్రీడల్లో భాగంగా కబడ్డీ జట్టు ఉత్తమ ప్రతిభను కనబర్చి బహుమతి పొందడం గర్వకారణమన్నారు. గెలుపొందిన కబడ్డీ జట్టును ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మధుసూధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చలం, లైబ్రేరియన్ రమేశ్ పాల్గొన్నారు.

మండలంలోని శ్రీచైతన్య ఫార్మసి కళాశాలలో ప్రపంచ దోమల దినంపై విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ కాటుతో పలు రకాల వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. విద్యార్థులు వివిధ జీవుల ద్వారా వ్యాపించే వ్యాధులు, వాటి చికిత్సలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మలేరియా, ఎన్‌సెఫలైటిస్, చికెన్‌గున్యా, డెంగ్యూ, ఎల్లోఫీవర్, జీరా వంటి భయానక వ్యాధులు దోమ కాటుతో వస్తాయని తెలిపారు. వాటి నివారణకు నిలకడగా ఉన్న నీటిని తొలగించడం, దోమ తెరల్ని వాడడం, దోమలు గృహాల్లోకి ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో చైర్మన్ లక్ష్మారెడ్డి

సుందరగిరిలో మహిళల ఆందోళన

● గ్రామంలో పేరుకుపోయిన పారిశుధ్యం
● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరిలో తమ సమస్యలు పరిష్కరించాలని మహిళలు సోమవారం ఆందోళన నిర్వహించారు. గ్రామంలోని రెండో వార్డుతోపాటు పలు వార్డుల్లో పారిశుధ్యం పేరుకుపోయింది. వీధి లైట్లు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలక వర్గం, అధికారులు ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు తమ వార్డులవైపు కనీసం రావడంలేదని తెలిపారు. స్థానిక ఎంపీపీ తాడూరి కిష్టయ్య గ్రామానికి చెందిన వారే అయినా గ్రామంలో ఎక్కడి సమస్యలక్కడే పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్‌ను అడిగితే సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రెండో వార్డులో సంవత్సరం నుంచి నల్లాలు రావడంలేదని, వీధి దీపాలు వెలుగడం లేదని తెలిపారు. సింగిల్ ఫేస్ మోటర్ కాలిపోయిందని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నా రు. విషయంపై ప్రజావాణిలో ఎంపీడీవో ఖాజామోహిద్దిన్‌కు వినతిపత్రం అందచేసినట్లు వార్డు సభ్యుడు మావూరపు రాజు తెలిపారు. ఇప్పటికైనా ఎంపీపీ కలుగచేసుకుని గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో గిరిబోయిన రామప్ప, యాదవ్వ, కనుకవ్వ, లత, శ్యామల, శారద, సంజీవ్, ఉప సర్పంచ్ సంపత్, సాయిరెడ్డి, బరిగేల రాజవ్వ, ఎల్లవ్వ, బాలవ్వ, గిరబోయిన లింగయ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.



సుందరగిరిలో ఆందోళన చేస్తున్న మహిళలు

ధర్నాలో పాల్గొన్న సీపీఐ నాయకులు

చిగురుమామిడి: హైదరాబాద్‌లో ధర్నా చౌక్ చౌరస్తా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహిస్తున్న ధర్నాలో మండలానికి చెందిన సీపీఐ నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండురోజుల పాటు జరిగే ధర్నా పాల్గొంటామని సింగిల్ విండో డైరెక్టర్ ఫోన్‌లో తెలిపారు.

కొబ్బరి మొక్కల పంపిణీ

తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్‌లో రైతులకు సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు కొబ్బరి మొక్కలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి బాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి..

విన్నపాల వేళ...

సుభాష్‌నగర్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్జీదారులు, ఫిర్యాదుదారులు కలెక్టరేట్‌లో సోమవారం జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్‌కు వినతులు సమర్పించారు. వాటిని పరిశీలించిన జేసీ వారి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

● మా పాపకు పింఛన్ రావడం లేదు..

రామటెంకి స్వప్న, రేకుర్తి


రామటెంకి స్వప్న

మా పాప పేరు శివాత్మిక. పాప పుట్టుకతోనే మాటలు రావు. చెవులు వినిపించవు. వంద శాతం వికలాంగత్వం ఉన్నట్లుగా సదరం సర్టిఫికెట్ ఉంది. పిం ఛన్ కోసం మా గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకున్నాం. ఇంతవరకు పింఛన్ రాలేదు. కలెక్టర్‌ను కలిసి దరఖాస్తు చేసుకుందామని వచ్చాం.

● గ్రూప్ పైసలను రికవరీ చెప్పించండి...

ధనలక్ష్మి మహిళా పొదుపు సంఘం సభ్యులు, ఆముదాలపల్లి, శంకరపట్నం మండలం.


సంఘు సభ్యులు

మా సంఘంలో ఉన్న వారు మాకు తెలియకుండానే సుమారు 7 లక్షల వరకు లోన్ తీసుకున్నారు. తీసుకున్న విషయం మాకు తెలియడంతో వారిని నిలదీశాం. ఇప్పటి వరకు డబ్బులు కట్ట లేదు. వాటిని రికవరీ చెప్పించాలని కలెక్టర్‌ను కోరేందుకు వచ్చాం.

రైతు సమగ్ర సర్వేలో సేకరించిన వివరాలను..

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్ : రైతు సమగ్ర సర్వేలో సేకరించిన రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వ్యవసాయ శాఖ కమిషనర్ ఎం జగన్మోహన్ తెలిపారు. సోమవారం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ఎస్సీ, ఎస్టీ రైతుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. రైతు వేదికల నిర్మాణం కోసం స్థల సేకరణలో పురోగతి, మినీ మట్టినమూనా పరీక్షల కేంద్రాల ఏర్పాటు, ఈ సంవత్సరపు మట్టి నమూనాల సేకరణ, విశ్లేషణ తదితర విషయాలపై సమగ్రంగా సమీక్షించారు. అనంతరం మానకొండూర్ మండల వ్యవసాయాధికారి కార్యాలయాన్ని సందర్శించారు. వ్యవసాయ విస్తీర్ణాధికారులతో మాట్లాడి రైతు సమగ్ర సర్వే, మాభూమి-మాపంట వివరాల నమోదు గురించి ప్రత్యక్షంగా పరిశీలించారు.

ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యతమివ్వాలి

జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ప్రతి సోమవారం డయల్ యువర్ కలెక్టర్ కార్యాక్రమంలో ప్రజలు తెలుపే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి వాటిని పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి రాలేకపోయిన వారి కోసం ప్రతి సోమవారం డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం ఉదయం 10 నుంచి 10:30 గంటల వరకు నిర్వహిస్తూ ఫోను ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దుర్శేడ్ గ్రామం నుంచి నాగరాజు ఫోన్ చేసి మాట్లాడుతూ మురికినీళ్లు నిలుస్తున్నాయని ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని, శుభ్రం చేయించమని కోరగా జేసీ డీపీవోకు తగు ఆదేశాలు జారీ చేశారు. రామడుగు మండలం వెదిర నుంచి బీరెడ్డి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంకుడు గుంతల బిల్లులు రాలేదని తెలుపగా డీఆర్‌డీవోను వచ్చి కలవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆయేషా మస్రత్ ఖానం, సీపీవో సుబ్బారావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాజేశం, డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, డీఈవో రాజీవ్, జడ్పీ సీఈవో, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అంబాజి, ఆర్డీవో రాజాగౌడ్, కలెక్టరేట్ పాలనాధికారి రవీందర్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సుభాష్‌నగర్: గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్ కోరారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అతి తక్కువ వేతనంతో గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్నామన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు 15 వేల రూపాయలు, ఇతర సిబ్బందికి 10,500 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కమ్మేస్తున్న కాలుష్యం..



కరీంనగర్ క్రైం : వాతావరణ కాలుష్యం దెబ్బతింటోంది. ఉమ్మడి జిల్లాలో 7.50 లక్షల వరకు అన్ని రకాల వాహనాలు రిజిస్ట్రేషన్ అయి ఉండగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిపోయే వాహనాలు మరో లక్ష వరకు ఉంటాయని అంచనా. ఈ వాహనాల కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంటుంది. కాలుష్య నియంత్రణ సంస్థలు, ఇతర అధ్యయన సంస్థలు వాహనాల నుంచి వెలువడే కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాలుష్యాన్ని నియంత్రించాల్సిన రవాణాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. మోటార్ వాహనాల చట్టం నిబంధనల ప్రకారం ప్రతి వాహనానికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి కాలుష్య తనిఖీ నిర్వహించాలి. ఈ నిబంధనలను పర్యవేక్షించాల్సిన రవాణాశాఖ అధికారులు గాలికి వదిలేస్తున్నారు. వాహనాల కాలుష్యాన్ని పరీక్షించడం కోసం ప్రైవేట్‌గా పొల్యూషన్ వాహనాలకు అనుమతిలిచ్చారు. ఈ ప్రైవేట్ పొల్యూషన్ పరీక్షల కేంద్రాల్లో నిబంధనల ప్రకారం పొల్యూషన్ పరీక్షలు జరగడం లేదని ఆరోపణలు సర్వత్రా వినపడుతున్నాయి.

తూతూ మంత్రంగా పొల్యూషన్ టెస్టింగ్

పొల్యూషన్ టెస్టింగ్ కేంద్రాల్లో డబ్బుల కోసమే వాహనాలను తూతూమం త్రంగా పరీక్షించి పొల్యూషన్ అండర్ కంట్రోల్ (పీయూసీ) సర్టిఫికెట్లు జారీ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వాహనాలకు పొల్యూషన్ పరీక్షలు నిర్వహించిన అనంతరం జారీ చేస్తున్న పీయూసీ సర్టిఫికెట్లను రవాణాశాఖ అధికారులు ఏనాడు తనిఖీ చేయడం లేదు. పీయూసీ సర్టిఫికెట్లలో ఉన్న విధంగానే సదరు వాహనం నిర్దేశించిన పొల్యూషన్ పరిధిలోనే ఉన్నదా? లేదా? అనేది అధికారులు విధిగా తనిఖీ చేయాల్సి ఉండగా ఇటువంటి తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. కేవలం పోలీసులు వాహనాలను తనిఖీ సమయంలో పీయూసీ సర్టిఫికెట్‌ను చూపించడానికే పనికి వస్తుంది. పొల్యూషన్ తనిఖీ కేంద్రాలు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా పీయూసీ సర్టిఫికెట్లను జారీ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 7లక్షల 50 వేల 390 వాహనాలుండగా కరీంనగర్ జిల్లా పరిధిలో 4,01,725 వాహనాలున్నాయి. ఉమ్మడి జిల్లాలో నాలుగు చక్రాల వాహనాలు 55 వేల వరకు ఉండగా కరీంనగర్ జిల్లాలో 26,986 వాహనాలున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1.50 వేల మంది మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నట్లు అంచనా, ఇందులో కరీంనగర్ జిల్లాలో 75 వేల మంది మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉన్నట్లు సమాచారం. కరీంనగర్ జిల్లాలో 4 లక్షలపైగా వాహనాలుండగా లక్ష లోపే డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండటంతో మిగతా 3 లక్షల పైగా వాహనాలను నడుపుతున్నవారికి ఎలాంటి లైసెన్స్‌లు లేవని వెల్లడవుతున్నది. డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని వారు ఆర్టీఏ అధికారుల తనిఖీలలో ఎందుకు పట్టుబడటం లేదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. జిల్లాలో ఉన్న 4 లక్షలపైగా వాహనాలలో 10 శాతం వాహనాలు 15 ఏళ్లకుపైబడినవిగా అంచనా ఉండగా మిగతా వాహనాలలో ఎక్కువ శాతం ఆటోలో, లారీలు, జీప్‌లలో డీజిల్‌కు బదులుగా కిరోసిన్‌ను ఉపయోగిస్తున్నారు. దీంతో అధికంగా ఆయా వాహనాలు నిర్దేశించినదాని కంటే అదనంగా పొగను వదులుతుండటంతో వాతావరణం కాలుష్యముతున్నదని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు కాలం చెల్లిన వాహనాల నిర్వహణ భారం కావటంతో కొంద మంది కిరోసిన్‌తో నడుపుతున్నారు. ఇటువంటి కాలం చెల్లిన వాహనాలతో పాటు పరిమితికి మించి అధిక పొగలు వెలువరిస్తున్న వాహనాలను గుర్తించి సీజ్ చేయాల్సిన రవాణాశాఖ అధికారులు అది తమ పనికాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అన్ని రకాల వాహనాలు నిర్దేశించిన విధంగా పొగలు వదులుతున్నారా? లేదా? అనేది పరీక్షించటానికి ఉమ్మడి జిల్లాలో 13, కరీంనగర్ జిల్లాలో 9 పొల్యూషన్ కేంద్రాలకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ పొల్యూషన్ కేంద్రాల నిర్వాహకులు నింధనల ప్రకారం వాహనాలను పరీక్షించి అవి వెలువరిస్తున్న కలుషితమైన పొగ ఏ మేరకు ఉందనేది వెల్లడించకుండా తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ద్విచక్రవాహనంతోపాటు అన్ని రకాల వాహనాలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పొల్యూషన్ టెస్ట్ చేయించుకుని సర్టిఫికెట్ పొందాల్సి ఉండగా కేవలం ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకునే విద్యాసంస్థల బస్సులు, లారీలు, కమర్షియల్ వాహనాలు మాత్రమే పొల్యూషన్ పరీక్షలు చేయించుకుంటున్నాయి. ద్విచక్ర వాహనాలు 10 శాతం కూడా పొల్యూషన్ పరీక్షలు చేయించుకోవటం లేదు. మరో వైపు పొల్యూషన్ సర్టిఫికెట్ చూపించాలని తనిఖీ అధికారులు కూడా పెద్దగా బలవంతం చేయక పోవటంతో వాహనదారులు దీనిని పట్టించుకోవటం లేదు. పొల్యూషన్ కేంద్రాలలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించాల్సిన రవాణాశాక అధికారులు ఆ విధులనే మరిచిపోయారు.

పొల్యూషన్ సర్టిఫికెట్ల జారీ నిబంధనల ప్రకారం జరుగుతున్నట్లు వెల్లడైన తరువాతనే వారి లైసెన్స్‌లను జారీ చేయాల్సిన అధికారులు ఆ విషయాన్ని పక్కనపెట్టి పొల్యూషన్ కేంద్రాల రికార్డులను ఆర్టీఏ కార్యాలయానికే తెప్పించుకుని మమ అనిపిస్తూ మామూలుగా తీసుకుంటున్నారు. అన్ని రకాల ప్రాణులకు ప్రాణసంకటంగా మారిన కలుషిత వాయువుపట్ల రవాణా శాఖ అధికారులు దృష్టిని సారించి వాహనదారులు, పొల్యూషన్ కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ధర్నాచౌక్ కోసం జంతర్‌మంతర్ వద్ద ధర్నా

ఢిల్లీలో సీపీఐ జిల్లా నాయకులు


జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న సీపీఐ జిల్లా నాయకులు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ధర్నాచౌక్‌ను ఎత్తివేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో జిల్లాకు చెందిన సీపీఐ నాయకులు పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ధర్నాచౌక్‌ను ఎత్తివేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు, తెలంగాణ జేఏసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయని, ఉద్యమకాలంలో ధర్నాచౌక్‌ను ఉపయోగించుకున్న కేసీఆర్ ప్రభుత్వంలోకి రాగానే ధర్నాచౌక్‌ను ఎత్తివేయడం ప్రజాస్వామిక హక్కును హరించడమేనని అన్నారు. ప్రజల హక్కులు కాపాడాల్సిన పాలకులే ఈ రకమైన చర్యలకు పూనుకోవడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని ఆయన అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పైడిపెల్లి రాజు, పొనగంటి కే దారి, అందె స్వామి, దుడ్డెల లక్ష్మినారాయణ, బోనగిరి మహేందర్, కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికం ఠరెడ్డి, కె జైపాల్‌రెడ్డి, జావిందుల రవి, పార్టీ ప్రజా సంఘాల నాయకులు వేణు, అందె చిన్నస్వామి, బుర్ర శ్రీనివాస్, బూడిద సదాశివ, అందె సురేశ్, ఉట్ల తిరుపతి పాల్గొన్నారు.

అవినీతి రహిత రాష్ట్రం బీజేపీతోనే సాధ్యం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

సైదాపూర్: తెలంగాణ రాష్ట్రాన్ని అవినీతి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం బీజేపీతోనే సాధ్యమని పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి సోమవారం మండల కేంద్రంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో బీజేపీ కార్యవర్గ సమావేశం ఆ పార్టీ మండలాధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో అవినీతి రహిత పాలన జరుగుంతన్నారు. మోదీ అలుపెరగకుండా దేశంలో ప్రజలకు, యువకులకు నైపుణ్యాన్ని నింపుతూ దేశాభివృద్ధికి కృషి చేస్తున్నాడన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఎన్నడు లేని విధంగా నిధులు మంజూరు చేసి తెలంగాణను అభివృద్ధి చేస్తుంటే ముఖ్యమంత్రి మాత్రం మొత్తం తనే చేశానని చెప్పుకోవడం విడ్డూరమన్నారు. దేశంలో ఇల్లు లేని వారు ఉండకూడదనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రానికి రూ. 95వేల ఇండ్లకు డబ్బులు ఇస్తే ఆ డబ్బులను తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం దారి మల్లించి ఇతర పనులకు వాడుకుందన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు దేశంలో బీజేపీ విజయఢంకా మోగిస్తుందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ పట్ల ప్రజలకు ఆదరణ ఉందని అదే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తెస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైదాపూర్ మండలంలో అత్యధిక సీట్లు సాధించాలని కార్యకర్తలకు సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. రైతులకు తమ ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం ద్వారా పంటలకు భీమా సౌకర్యం కల్పించి ఆదుకుంటున్నదన్నారు. రైతులకు ఎరువుల కొరత తగించేందుకు ఎనిమిది ఎరువుల కర్మాగారాలను ప్రారంభించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూతపడ్డ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునఃప్రారంభించారని, దీంతో తెలంగాణ రైతులకు ఎరువుల కొరత తగ్గనుందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన 30మంది యువకులు బీజేపీలో చేరారు.

శ్రీనివాస్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యర్శి జంపాల సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి నెల్లి శ్రీనివాస్, స్థానిక ఎంపీటీసీ గుండేటి వనిత-శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమాండ్ల రాంరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు కొండ మల్లయ్య, కిసాన్ మోర్చ మండలాధ్యక్షు డు మదన్‌మోహన్‌రెడ్డి, బీజేవైఎం మండలాధ్యక్షుడు దంచనాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుర్రాల రవీందర్‌రెడ్డి, వివిధ గ్రామాల బూత్ కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ దాడులు

● లక్ష రూపాయల గుట్కా, 6 క్వింటాల్ పీడీఎస్ బియ్యం సీజ్

● పెద్దపల్లి జిల్లాలో 900 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం పట్టివేత

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం దాడులు నిర్వహించి అక్రమదందాలపై కొరడ ఝులిపించింది. సోమవారం కరీంనగర్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన దాడిలో విజయవాడ నుంచి కరీంనగర్‌కు అక్రమంగా తరలిస్తున్న ఇంజన్ ఆయిల్, గ్రీజ్ పట్టుబడింది. అనంతరం పట్టుబడిన ఇంజన్ ఆయిల్, గ్రీజ్‌లను వాణిజ్యపన్నులశాఖ అధికారులకు అప్పగించగా అనుమతులు లేకుండా, బిల్లులు లేకుండా తరలిస్తున్నందుకు యజమానులకు 1,22,400 జరిమాన విధించారు. కరీంనగర్ నివాసి అయిన పెద్ది రమేష్, బావుపేట గ్రామంలో శ్రీసాయి ట్రేడర్స్ పేరుతో ఆటో మొబైల్‌కు చెందిన స్పేర్ పార్ట్స్, ఇంజన్ ఆయిల్, గ్రీజ్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. కొన్నేళ్లుగా విజయవాడ నుంచి అక్రమంగా ఆయిల్, గ్రీజ్, స్పేర్ పార్ట్స్ కరీంనగర్‌కు తీసుకువచ్చి విక్రయాలు జరుపుతున్నాడు. విజయవాడ నుంచి పెద్ది రమేష్ దుకాణానికి ఆయిల్, గ్రీజ్ తెస్తున్నాడన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేయగా షాపులో 28 డ్రమ్ములలో దాదాపు 5,600 లీటర్ల ఇంజన్ ఆయిల్ పట్టుబడింది. అనంతరం గోదాములో తనిఖీ చేయగా 6 డ్రమ్ములలో 1,080 కిలోల గ్రీజ్ కూడా పట్టుబడింది. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్‌ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, అసిస్టెంట్ కమర్షియల్స్ టాక్స్ అధికారి గుంటి బిక్షపతి, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



ఇంజన్ ఆయిల్‌ను పట్టుకున్న అధికారులు

● **గుట్కా, 6 క్వింటాల్ పీడీస్ బియ్యం పట్టివేత**

కరీంనగర్ దుర్గమ్మ గడ్డలోని గౌరిశెట్టి రమేష్ ఇంటిపై టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు దాడులు నిర్వహించి లక్ష రూపాయల విలువ కలిగిన గుట్కా, పీడీఎస్ బియ్యం పట్టుకున్నారు. సిబ్బందితో దాడి చేయగా దాదాపుగా లక్ష రూపాయల గుట్కా, 6 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. వ్యాపారి గౌరిశెట్టి రమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్‌ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, పౌరసరఫరాల శాఖ అధికారులు తఫజుల్ హుస్సేన్, అజ్మత్ నవాజ్, అన్వరుల్లాఖాన్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ రకాలుగా అక్రమాలు జరుగుతున్నాయనే విషయం తమ దృష్టికి వచ్చిందని, దీని దృష్ట్యా వాటిని నిర్వహిస్తున్న అక్ర మార్కులపై టాస్క్‌ఫోర్స్ నిఘా ఉందని కరీంనగర్ పోలీసు కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి తెలిపారు.

900ల క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం పట్టివేత

ఓదెల: మండలంలోని పొత్కపల్లిలో సోమవారం జిల్లా టాస్క్‌ఫోర్సు బృందం దాడులు నిర్వహించి పుల్లూరి భాస్కర్, ఇరుకుల్ల శ్రీనివాస్ అనే వ్యాపారుల గోడౌన్‌లో నిల్వ చేసిన 900 క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యాన్ని పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్సు ఎస్‌ఐ సంజీవ్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పొత్కపల్లిలో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వ అనుమతి లేకుండా గోడౌన్‌లో నిల్వ చేసిన మొక్కజొన్న ధాన్యం బస్తాలు లభ్యమైయ్యాయని తెలిపారు. గోడౌన్‌ను సీజ్ చేశారు. దాడిలో కానిస్టేబుల్ రవికుమార్‌తోపాటు పాల్గొన్నారు.

బంగారం మెరుగుపెడతామంటూ మోసం..

నిందితుడి అరెస్టు



నిందితున్ని అరెస్టు చూపుతున్న ఎస్ఐ

వీర్నపల్లి : బంగారానికి మెరుగులు పెడతాం అంటూ ఊర్లోకి వచ్చిన ఓ దొంగ ఏకంగా గ్రామ మహిళా సర్పంచ్‌కే టోకరా వేసి 8 గ్రాముల బంగారంతో ఉడాయించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని పట్టుకొని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ఈ నెల 16న బీహార్ రాష్ట్రానికి చెందిన బబ్లూ అనే దొంగ మండలంలోని గర్జనపల్లి సర్పంచ్ గొల్లపల్లి లక్ష్మి ఇంటికి బంగారాన్ని మెరుగుపెడతాం అంటూ వెళ్లాడు. అపరిచితుని మాయమాటలు నమ్మిన సర్పంచ్ తన మెడలోని గొలుసును అతడికి ఇచ్చింది. కాసేపు ఓ రాగిచంబులో యాసిడ్‌తో కడిగినట్లు చేసిన దొంగ అందులోని 8 గ్రాముల బంగారం మాయం చేశాడు. ఆ రాగి పాత్రను మహిళకు ఇచ్చి కాసేపయ్యాక అందులో ఉన్న బంగారం తీసుకోవాలని, వెంటనే తీస్తే చేతులకు పొక్కులు వస్తాయని చెప్పి నిందితుడు అక్కడి నుంచి ఉడాయించాడు. కొంతసేపటికి తెరుకున్న సర్పంచ్ తన బంగారం మాయమయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తుండగా తన సిబ్బందికి చిక్కడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్య

మల్యాల : మతిస్థిమితం సరిగా లేని ఓ మహిళ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మండలంలోని రాంపూర్‌కు చెందిన పోగుల రాజగంగు(45) అనే మహిళకు కొన్ని రోజులుగా మతిస్థిమితం లేదు. ఆదివారం ఇంటి నుంచి వెళ్లిన రాజగంగు రామన్నపేట, రాంపూర్ రహదారి మధ్యలోని ఓ చెట్టుకు తాడుతో ఉరేసుకుంది. ఆమె కోసం కుటుంబ సభ్యులు గాలించగా, సోమవారం ఆమె మృతదేహం కనిపించింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై నీలం రవి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

కోల్‌సిటీ: గోదావరిఖని జవహర్‌నగర్‌కు చెందిన కళ్యాణం లిఖిత్(16) అనే ఇంటర్ విద్యార్థి సోమవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మానసిక ఒత్తిడితో ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. 10వ తరగతి పూర్తయిన లిఖిత్‌ను కరీంనగర్‌లోని ఒక డిఫెన్స్ కోచింగ్ సెంటర్‌లో చేర్పించగా ఆసక్తి లేక పోవడంతో ఇంటికి వచ్చాడు. రెండు రోజుల క్రితం ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అతన్ని చేర్పించారు. సోమవారం కళాశాలకు వెళ్లాల్సి ఉంది. అతని తండ్రి గణపతి బీ ఫార్మసీ చదువుతున్న కూతురును దిగబెట్టేందుకు వరంగల్‌కు వెళ్లాడు. తల్లి శ్రీలత మల్యాలపల్లి జెడ్‌పీ పాఠశాలలో విద్యావలంటీర్‌గా పని చేస్తున్నది. తాను కళాశాలకు వెళ్లనని, మరుసటి రోజు వెళతానని చెప్పడంతో తల్లి విధుల్లోకి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మానసిక ఒత్తిడితోనే ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ మహేందర్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. లిఖిత్ తల్లి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి ఆత్మహత్య

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో లాల్‌బీ (80) అనే వృద్ధురాలు ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. వృద్ధురాలు కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. అది తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీను తెలిపారు.

లడఖ్ పోలీస్ సంస్మరణ వారోత్సవాలకు...

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఎంపిక



ఎస్పీ విశ్వజిత్ కంపాటి

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున లడఖ్‌లో నిర్వహించే పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో పాల్గొనే అరుదైన అవకాశం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటికి దక్కింది. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం విశ్వజిత్‌ను ఎంపిక చేస్తూ ప్రకటించడం ఒకవైపు చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో నేరేళ్ల ఘటనలో ఎస్పీని సస్పెండ్ చేయాలని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల ఆందోళనలు, హైకోర్టులో విచారణ మానవ హక్కుల కమీషన్, జాతీయ కమిషన్ విచారణలు కొనసాగాయి. ఎస్‌ఐని కూడా సస్పెండ్ చేశారు. ఎస్పీపై చర్యలు తప్పవని భావిస్తున్నక్రమంలో చండీఘడ్‌లోని లడఖ్ ప్రాంతంలో ప్రతి సంవత్సరం అమరవీరులకు నివాళులు అర్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక పోలీస్ అధికారిని పంపించే ఆనవాయితీ లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి ఎంపికయ్యారు. ఐదేళ్ల క్రితం 2012లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో ఇదే గౌరవం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి జగిత్యాల ఏఎస్పీరమారాజేశ్వరికి దక్కింది. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న లడఖ్‌లో జరిగే అమరుల నివాళికి దేశంలోని అన్ని రాష్ట్రాలు పోలీస్ బలగాలు ఒక ప్రతినిధిని పంపుతుంది. 1961 నుంచి జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఎస్పీ విశ్వజిత్ వెళ్లనున్నారు.

కరీంనగర్‌లో చోరీ : బంగారు, వెండి ఆభరణాల అపహరణ

కరీంనగర్ క్రైం : కరీంనగర్ మండలం తీగలగుట్టపల్లి గ్రామ పరిధిలోని విద్యారణ్యపురి కాలనీలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు ఒక ఇంటిలో చొరబడి భారీగా బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకుపోయారు. కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... తీగలగుట్టపల్లి పరిధిలోని విద్యారణ్యపురి కాలనీలో నివాసం ఉంటున్న గంట అశోక్ సత్యనారాయణ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని తన కొడుకు వద్దకు వెళ్లారు. సోమవారం ఉదయం ఇంటి పని మనిషి చూసే సరికి తాళం పగులగొట్టి ఉన్నది. ఈ విషయాన్ని అశోక్ సత్యనారాయణకు తెలిపారు. వెంటనే హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు చేరుకున్న అశోక్ సత్యనారాయణ ఇంటిలోపల బీరువాలో చూడగా బంగారు, వెండి ఆభరణాలు కనిపించలేదు.

గుర్తుతెలియని దొంగలు ఆదివారం అర్ధరాత్రి అశోక్ సత్యనారాయణ ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడి బీరువాలో భద్రపరిచిన ముప్పది రెండున్నర తులాల బంగారు ఆభరణాలు, 180 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకు పోయారని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో మూడు రోజులు జైలు శిక్ష

జగిత్యాల టౌన్: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఒకరికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ. 1000 జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు జడ్జి కాసారపు మల్లేశం సోమవారం తీర్పునిచ్చారు. సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన కడమంచి గంగారాజం ఆదివారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద మద్యం తాగి వాహనం నడుపుతుండగా ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డాడు. ట్రాఫిక్ ఎస్సై లక్ష్మీనారాయణ కేసు నమోదు చేసి కోర్టుకు పంపగా జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు.

కానిస్టేబుల్ పై దాడిచేసిన ఇద్దరి అరెస్ట్

రాయికల్ : రాయికల్ మండలం రామాజీపేట శివారులో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్న క్రమంలో కానిస్టేబుల్ అనిల్‌పై దాడి చేసిన మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ యజమాని పిన్నబోయిన గోపాల్‌తో పాటు డ్రైవర్ ఎస్.కే. దస్తగిరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శివకృష్ణ తెలిపారు. సోమవారం రాయికల్ పోలీసు స్టేషన్‌లో ఎస్సై ఇద్దరు నిందితుల అరెస్ట్‌ను విలేకరుల ఎదుట చూపించారు. ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్లలో అక్రమంగా తరలించటమే కాకుండా అడ్డుకోబోయిన కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డ ఇద్దరు నిందితులపై పోలీసు విధులకు ఆటంకం కల్పించటం, హత్యాయత్నం కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నాడు.



నిందితుల అరెస్ట్ చూపుతున్న ఎస్సై శివకృష్ణ

220 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ముగ్గురిని అదుపులోకి తీసుకున్న అధికారులు



నిందితులను అదుపులోకి తీసుకున్న అధికారులు

పెద్దపల్లిటౌన్: మండలంలోని అప్పన్నపేట శివపార్వతి నగర్‌లోని ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 110 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సోమవారం సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. సుల్తానాబాద్ మండలం కొదురుపాకకు చెందిన వనరాసి తిరుపతి, వనరాసి వీరస్వామి, వనరాసి నంబయ్య శివపార్వతి నగర్‌లో బండారి యాదగిరి మధ్యవర్తిత్వంతో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని అక్కడి నుంచి రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించే దందా నడిపిస్తున్నారు. కరీంనగర్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, బసంత్‌నగర్, ధర్మారం తదితర ప్రాంతాల్లో బియ్యాన్ని సేకరించి ఇక్కడ ఈ ముఠాకు విక్రయిస్తున్నారు. కేజీకి 9 నుంచి పది రూపాయలు చెల్లిస్తున్నారు. ఇక్కడ పెద్ద మొత్తంలో నిల్వ జమ అవ గానే లారీలు, రైలు మార్గం ద్వారా మహారాష్ట్రకు తరలిస్తున్నారు. మహారాష్ట్ర వీ రూర్‌లో 15 నుంచి 20 రుపాయల వరకు అమ్ముతున్నారు. కొంత కాలంగా ఇదే అడ్డా నుంచి పెద్ద మొత్తంలో బియ్యాన్ని తరలించినట్లు అధికారుల తనిఖీల్లో తెలిసింది. ఇంటెలిజెన్స్ సమాచారంతో ఆదివారం రాత్రి ఏసిఎస్‌వో కిష్టయ్య, డిటి వినయ్‌కుమార్, సీఎస్‌డిటీ సతీష్‌రావు, మల్లికార్జున్, డీఎస్‌డీవో హబీబ్‌హుర్ రహమాన్ బియ్యం నిల్వ చేసిన ఇంటిని గుర్తించారు. ఇంటికి తాళం వేసి ఉండడంతో సోమవారం తెల్లవారు జామున ఇంటిని ఎవరు అద్దెకు తీసుకున్నారన్న సమాచారం సేకరించి అక్రమ దందా చేస్తున్న ఆ ముగ్గురు వ్యక్తులను తీసుకువచ్చారు. ఇంటి తాళం తెరిపించి చూసేసరికి ఇంటి నిండా ఖాళీలేకుండా మొత్తం బియ్యం సంచులతో నింపి వేసి ఉంది. అధికారులు బియ్యం సంచులను పరిశీలించారు. సంచుల్లో సగానికిపైగా రేషన్ దుకాణం నుంచి నేరుగా ఇక్కడికి తరలించినట్లు అధికారులు గుర్తించారు. పట్టుకున్న బియ్యాన్ని డిసిఎమ్మెస్ గో దాంకు తరలిస్తామని డీఎస్‌ఓ హబీబ్‌హుర్ రహమాన్ తెలిపారు. రామగుండంలో 1400 లీటర్ల కిరోసిన్, కొత్తపల్లి రైల్వేస్టేషన్లో 30 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్లు వివరించారు. ఐపాస్ విధానం త్వరలో వస్తుందని ఈ అక్రమ దందాలకు తెరపడుతుందన్నారు.



హుజూరాబాద్ టౌన్: జానపదం అంటే జనం నుంచి వచ్చిన మాట, పాట. మనిషి పని చేసేటప్పుడు ఆలసిపోకుండా పాడుకునే పాట. మనిషి సుఖ, దుఖాలలో పాడుకునేది పాట. గ్రామ నాగరికత సాంప్రదాయాలకు, కట్టుబాట్లకు, అలవాట్లకు, ధాన్యం, సేద్యం, పంటలు, ఆధునికీకరణ వస్తు వినియోగం, జీవన విధానానికి నిలయం. గ్రామీణ ప్రాంతాల ప్రజల చెమట చుక్కల నుంచి పుట్టిందే జానపదం, జనపదం. పండుగలు, పనులు, కులవృత్తులు, వ్యవసాయం, గ్రామ దేవతల మొక్కులు, పెళ్లిళ్లు వంటి వాటి నుంచి జన పదాలు పుట్టుకొచ్చాయి. మనిషి పని చేసేటప్పుడు అలసిపోకుండా పాడుకునే పాటలు జానపదాలయ్యాయి. ఇందులో భక్తి రసం, హాస్య రసం, దుఃఖ రసం ఇలా అనేక రకాల పాటలు జనాల నుంచి వారి వ్యధల నుంచి పుట్టిందే పాట. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎందరో ప్రఖ్యాతి చెందిన కళాకారులు, గాయకులున్నారు. వారు జానపద కళా రూపాలను సమాజంలో చైతన్యం కోసం, సాంప్రదాయ విలువలను కాపాడటం కోసం, కళలను భావితరాలకు అందించడం కోసం కృషి చేస్తున్నారు.

జనపదమే జానపదం

సందర్భం...

● నేడు అంతర్జాతీయ జానపద కళల దినోత్సవం

సంప్రదాయాన్ని కాపాడుకుంటున్న బీరన్నలు



సైదాపూర్: కురుమ కులస్తుల ఆరాధ్య, కుల దైవమైన బీరన్న దేవుని పండుగ (పెద్దపండు)ను బీరన్న(బీరయ్య) పూజారులు నిర్వహిస్తుంటారు. ఆ పండుగలో వీరు చేసే విన్యాసాలు ఆశ్చర్యకరంగా ఉంటాయి. కరీంనగర్ సైదాపూర్ మం డలంలో బూడిదపల్లె, కురుమపల్లె, సోమారం, గెర్రెపల్లె, లసుమన్నపల్లె, గుజ్జులపల్లె, వెన్కేపల్లి, జాగీర్‌పల్లి, రాంచంద్రాపూర్ గ్రామాల్లో దాదాపు 200 మంది బీర్ల పూజారులు ఉంటారు. వీరు కురుమ కులానికి చెందిన వారైనప్పటికీ ప్రత్యేకంగా బీరన్న పూజారులుగా వ్యవహరిస్తారు. వేసవి కాలంలో వీరు బీరన్న పండుగలు చేయడానికి వెళ్తారు. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారం నుంచి మే నెల ఆఖరి వారం వరకు నాలుగు నెలలు వీరు బీరన్న పండుగలు చేసేందుకు వెళ్తుంటారు. మిగతా రోజులు కొందరు కథలు చెప్పడానికి వెళ్తుంటారు.

మహిళలకు ప్రత్యేకం కోలాటం




జమ్మికుంట: పురాతన సంప్రదాయాలపై మహిళలకు రోజురోజుకు ఆసక్తి పెరుగుతోంది. దశాబ్దాల కాలం క్రితం పురుషులు మాత్రమే కొన్ని సందర్భాల్లో కోలాటాల ప్రద్రర్శన ఇచ్చేవారు. కోలాటాలను నేర్చుకున్న కొంత మంది కళాకారులు బృందాలుగా ఏర్పడి దసరా, వినాయకచవితి, హోలీ ఉత్సవాల్లో ప్రదర్శించేవారు. రెండేళ్లగా మహిళలు కోలాటంపై మక్కువ చూపిస్తున్నారు. జమ్మికుంట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నృత్య కళాకారుడు మహ్మద్ ఇస్మాయిల్ గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తి కలిగిన మహిళలకు కోలాటం నేర్పిస్తున్నారు. పూర్తిగా కోలాటాల విద్య నేర్చుకున్న మహిళలను బృందాలుగా ఏర్పాటు చేస్తున్నారు. వీరు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల్లో కోలాటాల ప్రదర్శనలు ఇస్తుంటారు. జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లో ఇప్పటికే రెండు వేల మంది మహిళలు కోలాటం నేర్చుకొని ప్రదర్శనలు ఇస్తున్నారు.

నాన్న కీర్తి అజరామరంగా నిలిచిపోవాలి...

● ఒగ్గుకథకులకు ప్రభుత్వమే మిద్దె రాములు పేరిట అవార్డు ఇవ్వాలి ● మా రెండో అబ్బాయి కళారంగం వైపు వెళుతున్నాడు..

● దివంగత ఒగ్గు కథకుడు మిద్దె రాములు కుమారుడు మిద్దె పర్శరాములు





వేములవాడ : మిద్దె రాములు ఒగ్గు కథకు పర్యాయపదం.. ఆయన వేదిక ఎక్కాడంటే తననుతాను మరిచిపోయేవారు.. కొమురెల్లి మల్లన్నగా, బీరప్పగా, నల్లపోచమ్మగా, ఎల్లమ్మగా.. ఇలా రకరకాల పాత్రల్లోకి పరకాయ ప్రవేశం చేసేవారు. డోలు మోత.. దానికి అనుగుణంగా కాళ్లు, చేతులు కదిలిస్తూ.. ఆయన చెప్పే కథలు తెలంగాణ ప్రజానీకాన్ని మైమరిపించేవి.. అంతర్జాతీయ జానపద కళల దినోత్సవం సందర్భంగా మిద్దె రాములు గురించి ఆయన కుమారుడు పర్శరాములు మాటలు మీకోసం...

మిద్దె రాములు కొడుకుగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతం. నాన్న మల్లన్న పట్నాల వద్ద విన్న కథను ఎంతో ఆసక్తితో, పట్టుదలతో నేర్చుకుని, దానిని వృత్తిగా మార్చుకున్నారు... చదువుపై పట్టు లేకున్నా వందల కొద్దీ కథలు ఏకధాటిగా, అక్షరం పొల్లుపోకుండా చెప్పడం ఆయన ప్రత్యేకత. ఒగ్గు కథ అంటే మిద్దె రాములు మాత్రమే అని ప్రజలందరూ అనుకునే స్థాయికి ఆయన చేరుకున్నారు.. వేములవాడ మండలం హన్మాజీపేట గ్రామంలో గీత కార్మిక కుటుంబంలో పుట్టారు. ఊళ్లో చెప్పే కథలను వింటూ ఒగ్గు కథకుడిగా మారారు. కథలు చెబుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

ఇదే సమయంలో తిప్పాపూర్‌కు వచ్చాం.. అప్పుడు నేను సంవత్సరం బాబును. ఆ సమయంలో కుటుంబ పోషణ కోసం నాన్న వేములవాడ ఆలయ ఆవరణలో కొబ్బరికాయలు అమ్మేవారు.. ఈ వ్యాపారంలో ఉంటూ ఒగ్గు కథలు చెప్పేవారు.. కాలక్రమంలో ఆయన చెప్పే కథలకు డిమాండ్ పెరగడంతో ఒగ్గుకథను పూర్తి స్థాయి వృత్తిగా మార్చుకున్నారు. అంచెలంచెలుగా ఎదిగారు. తన ప్రతిభతో ఒగ్గు కథకు మారుపేరుగా నిలిచారు. ఆకాశవాణి, దూరదర్శన్‌లో కళాకారుడిగా కొనసాగారు. మారిషస్, సింగపూర్, మలేషియా తదితర దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. నాటి రాష్ట్రపతి జ్ఞానీ జైల్‌సింగ్, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, పీవీ నర్సింహారావు, ఎన్టీ రామారావు, సినారె వంటి ప్రముఖులు ఆయనను మెచ్చుకున్నారు. ఎన్నెన్నో కళా పురస్కారాలు, అవార్డులను ఆయన అందుకున్నారు. సాంస్కృతిక మండలి సభ్యుడిగా పనిచేశారు.

● ఆయన మాటతోనే నాకు ఉద్యోగం

1980లో కరీంనగర్ ఎమ్మెల్యే స్థానం కోసం జగపతిరావు ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు. ఆ సమయంలో నాన్న ఆయన తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొని కథలు చెప్పి జనాలను ఆకట్టుకున్నారు. ఎన్నికల్లో గెలిచిన జగపతిరావు నాన్నగారికి ఏం కావాలో కోరుకొమ్మంటే.. నా కొడుకుకు ఏదైనా ఉద్యోగం ఇప్పించండి అని అడిగారంట. కొద్ది రోజులకు జగపతిరావు జోక్యంతో నాకు ఆర్టీసీలో రికార్డు ట్రేసర్‌గా ఉద్యోగం లభించింది. ఇప్పుడు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను.

● తాత బాటలో మనవడు..

నా చిన్నకుమారుడు వినీత్‌కు తాత లక్షణాలు వచ్చాయి. వినీత్ మా నాన్న వెంట ప్రదర్శనలకు వెళ్లేవాడు. కంజెర, డప్పు వాయిస్తాడు. జానపద పాటలు పాడుతాడు. పెద్దబ్బాయి శరత్ సీఏ చదువుతున్నాడు. నేను గతంలో ఒగ్గుకథ నేర్చుకున్నా. ఒకసారి ప్రదర్శన కూడా ఇచ్చా. నాన్నగారే వద్దన్నారు. ఈ కథలు, కళలు తిండిపెట్టవని, బాగా చదువుకుని ఏదైనా ఉద్యోగం చేయమని చెప్పేవారు.

● 2010లో మరణం..


తాను ఎంతో ప్రేమించే ఒగ్గుకథ స్వర్ణోత్సవ సంబరాలు నిర్వహించిన 2010లో 70 సంవత్సరాల వయసులో నాన్న మృతి చెందారు. ఆయన మరణం మా కుటుంబానికి, ఒగ్గుకథకు తీరని లోటు. ఇప్పుడు మా కుటుంబంలో తల్లి దేవమ్మ, నేను, నా భార్య రేణుక, కుమారులు శరత్‌కుమార్, వినీత్‌కుమార్, కుమార్తె సౌజన్య ఉన్నాం. దేవుడి దయ, నాన్న ఆశీస్సులతో ఆనందంగా జీవిస్తున్నాం.

● 2012లో మిద్దె రాములు కళాపీఠం ఏర్పాటు

మేము కళాకారులుగా రాణించకున్నా కళాకారులను ప్రోత్సహించడంలో ముందుండడానికి ప్రయత్నిస్తున్నాం. నాన్నగారి పేరిట 2012లో మిద్దె రాములు కళాపీఠం స్థాపించి ప్రతి సంవత్సరం ఒక ప్రముఖ కళాకారుడికి ఆయన పేరిట అవార్డు అందజేసి సత్కరిస్తున్నాం. ఇప్పటివరకు విమలక్క, గద్దర్, చుక్కా సత్తయ్య, ఎస్.ప్రభాకర్, రసమయి బాలకిషన్‌లకు మిద్దె రాములు స్మారక పురస్కారాన్ని అందజేశాం.

● నాన్న ప్రతిభను గుర్తించాలి..

నాన్న చనిపోయిన నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదు. 2010 నవంబరులో ఆయన చనిపోయినపుడు పలువురు ప్రముఖులు వచ్చి నివాళులర్పించారు. ఆ సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ నాన్నకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పుడప్పుడూ ఆ డిమాండ్ గుర్తుకు వస్తుంది. ఎప్పటికైనా అవార్డుకు నాన్నగారిని ఎంపిక చేస్తారని ఆశ, నమ్మకం ఉన్నాయి. నాన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అదే రోజున నాన్నగారి పేరిట ఒగ్గు కథ కళాకారులకు మిద్దె రాములు స్మారక అవార్డు అందజేసి ప్రోత్సహించాలని కోరుకుంటున్నా. ఆ విధంగా నాన్నగారి పేరు శాశ్వతం గా మిగిలిపోతుంది.



అంతరిస్తున్న అరుదైన కళ..కడ్డీ తంత్రి వాయిద్యం...



ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : కడ్డీతంత్రి.. ఇదొక అరుదైన వాయిద్యం.. మిత్తుల అయ్యవార్లు ఈ వాయిద్యాన్ని వాయిస్తూ ధర్మపురి శేషయ్యగారి రామాయణాన్ని ఆలపిస్తుంటే గ్రామీణ ప్రజలు మైమరచిపోయేవారు.. ఈ వాయిద్యంపై నాలుగు తంత్రులు ఉంటాయి. మొదటి తంతి కొంచెం లావుగా, మరో మూడు సన్నవిగా ఉంటాయి. దీనిని నేలపై అడ్డంగా ఉంచి చివరకు గజ్జెలు ఉండే రెండు వెదురు పుల్లలతో వాయిస్తారు. ఈ వాయిద్యంపై రుద్రవీణ, సితార, సరోజ్, వాయిలెన్, తబలా, మృదంగం డప్పు లాంటి పదహారు ధ్వనులు వినిపిస్తాయి. ప్రస్తుతం ఈ వాయిద్యాన్ని వాయించేవారు ఉమ్మడి జిల్లా పరిధిలో ఒక్కరే ఉన్నారు.. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన 85 ఏళ్ల మంగళగిరి నర్సయ్య కడ్డీ తంత్రి కళను బతికించుకునేందకు తాపత్రయ పడుతున్నారు..

ఊరంతా డప్పు కళాకారులే...



జగిత్యాల టౌన్: జగిత్యాల మండలంలోని తిమ్మాపూర్ గ్రామం డప్పు కళాకారులకు నిలయం ఈ గ్రామంలోని ప్రతి వ్యక్తి డప్పు కళాకారుడే కావడంతో గ్రామానికి ప్రత్యేక పేరు తెచ్చిపెట్టింది. పెళ్లిల్లు, పేరెంటాలు, సభలు, సమావేశాలు ఏవైనా సరే తిమ్మాపూర్ గ్రామ కళాకారులు హాజరై డప్పు కొడుతూ రాణిస్తున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా డప్పుకొట్టడం వృత్తిగా భావించి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు.

పులివేషాలకు పుట్టినిల్లు భీమారం...



మేడిపల్లి మండలంలోని భీమారం గ్రామం పులివేషాలకు పుట్టినిల్లుగా మారింది. ఈ గ్రామంలో ప్రతి యేటా మొహర్రం వేడుకలను కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున జరుపుకుంటారు. ఈ గ్రామంలో ప్రతి ఇంటి నుంచి ఒక వ్యక్తి పులివేషాధారణ వేసి వారం రోజుల పాటు వారంలో సందడి చేస్తూ మొక్కులు చెల్లించుకుంటారు. అనాధిగా వస్తున్న ఈ ఆచారాన్ని నేటికి పాటిస్తున్నారు.

అబ్బుర పరిచే సాధనాశూరులు...



ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : అందరు చూస్తుండగానే అబ్బుర పరిచే మాయలు చేస్తారు. జల స్థంభన, అగ్ని స్థంభన, అదృశ్య స్థంభన, బెండ్ల పల్లకి, నీటిలో రంగులు తీయడం, బండలు పగుల గొట్టుకోవడం విన్యాసాలు ప్రదర్శిస్తారు.. గ్రామ కూడళ్లలో ప్రదర్శనిలిస్తూ పద్మశాలీల నుంచి సంభావన స్వీకరించి పొట్టపోసుకుంటారు సాధనాశూరులు.. ఇలా కళ్ల ఎదుటే మాయలు చేసే సాధనాశూరులు ఆదరించే వారు లేక తమ వృత్తిని వదిలి కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారు.

మారిన బతుకు చిత్రం



● ఎస్సారెస్పీ కాలువల నిర్మాణంతో ప్రతి ఇంటా ధాన్యరాశులు

● మారిన జీవన ప్రమాణాలు ● మెరుగుపడిన విద్య, వైద్యం

● సాగు, తాగునీటికి తీరిన కొరత



ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల జీవనప్రమాణాలు పెరిగాయి. కాలువల్లో నీరు రావడంతో బీడు భూములన్నీ పచ్చని పంటపొలాలుగా మారాయి. 1970లో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి 1978 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నీరు అందింది. సాగునీరు సమృద్ధిగా అందుతుండటంతో ఇక్కడి భూములకు డిమాండ్ ఏర్పడింది. రైతులు ఆర్థికంగా స్థిరపడ్డారు. బతుకు దెరువుకోసం వలసలు ఆగిపోయాయి. విద్య, వైద్యం అందుబాటులోకి వచ్చింది. పట్టణీకరణ పెరిగి వ్యాపారాలు వృద్ధి చెందాయి. ఉన్నత విద్య కోసం ఎంతో మంది విదేశాలకు వెళ్లారు. రాను రాను అభివృద్ధిలో పల్లెలు కూడా పట్టణాలతో పోటీపడుతున్నాయి.

- ఆంధ్రజ్యోతి, జగిత్యాల

ఆగిన వలసలు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంతో కాకతీయ కాలువల ద్వారా సాగునీరు అందడంతో ఈ ప్రాంతంలో మెల్లిమెల్లిగా వలసలు తగ్గిపోయాయి. ఉపాధి కోసం ఈ ప్రాంతానికి చెందిన చాలా మంది ముంబాయి, సోలాపూర్, దుబాయ్‌లాంటి ప్రాంతాలకు వలస వెళ్లారు. ఇంకొందరు పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లారు. పంట చేలకు కాకతీయ కాలువ నీరు రావడంతో వేలాది ఎకరాలు పచ్చని పొలాలతో నిండిపోయాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఈ ప్రాంతవాసుల జీవన స్థితిగతులను మార్చివేసింది. అప్పటివరకు ఉన్న కట్టు, బొట్టులో కూడా మార్పు వచ్చింది. రెండు పంటలకు నీరందడంతో రైతులు ఆర్థికంగా మెరుగుపడ్డారు. జీవనశైలి కూడా మారింది.

మెరుగుపడిన విద్య, వైద్యం

ప్రాజెక్ట్ నిర్మాణంతో విద్య, వైద్యంలో కూడా చాలా మార్పు వచ్చింది. పట్టణాల్లో ఆస్పత్రులు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు పెరిగాయి. చేతిలో డబ్బులు ఉండటంతో మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకోగలిగారు. హైదరాబాద్, విజయవాడ, గుంటూరులో కూడా తమ పిల్లలను చదివించే స్థాయికి ఎదిగారు. 1975-76 తర్వాత ఈ ప్రాంతంలో ఉన్నత విద్య ప్రమాణాలు పెరుగాయి. 1985 తర్వాత విద్యా రంగంలో చాలా మార్పు వచ్చింది. అనేక మంది ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఈ ప్రాంతవాసులకు కల్పతరువుగా మారింది.

తాగునీటికి తప్పిన ఇబ్బందులు

ఎస్సారెస్పీ సాగునీటికే కాకుండా తాగునీటి కొరత కూడా తీర్చింది. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, కరీంనగర్, వరంగల్ ప్రాంతవాసులకు ఇప్పటికీ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీరే ఆధారం. జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల బల్దియా ప్రజలకు ప్రతియేటా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచే మూడు, నాలుగుమార్లు నీటిని విడుదల చేసి, రిజర్వాయర్ నింపుతున్నారు. ఎన్నోమార్లు కరువుతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడినప్పటికీ, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లితో పాటు కరీంనగర్, వరంగల్ ప్రాంత ప్రజలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ తాగునీరు అందించింది. జగిత్యాల జిల్లాలోని మూడు బల్దియాల్లో ప్రజలకు తాగునీటికి ఇబ్బంది ఏర్పడితే ప్రాజెక్ట్‌లో నీటిమట్టం తక్కువగా ఉన్నా కాకతీయ కాలువకు నీటిని విడుదల చేసి రిజర్వాయర్ నింపారు. ఎల్ఎండీలో ఉన్న నీటిని కరీంనగర్ పట్టణానికి తాగునీటి కోసం సరఫరా చేస్తుండగా, దిగువనున్న వరంగల్‌కు కూడా కాకతీయ కాలువ ద్వారానే నీటిని అందిస్తున్నారు.

ఎన్టీపీసీకి సరఫరా..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీరు ఉత్తర తెలంగాణలోని రైతులకు, ప్రజలకు సాగు, తాగునీరు అందించడమే కాకుండా రామగుండంలోని ఎన్టీపీసీ అవసరాలకు కూడా ఉపయోగపడుతోంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీలు కాగా, 60 టీఎంసీల నీటిని సాగునీటి అవసరాలకు విడుదల చేస్తుంటారు. 10 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం యేటా కేటాయిస్తున్నారు. ఎన్టీపీసీ కోసం యేటా 7 టీఎంసీల నీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం ఎల్లంపెల్లి ప్రాజెక్ట్ నుంచి పైపులైన్ ద్వారా ఎన్టీపీసీకి నీటిని తరలిస్తున్నారు.

ప్రతి ఇంటా వరి పంట..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ముందు ఈ ప్రాంతంలో జొన్న, మొక్కజొన్న పంట ఎక్కువగా సాగు చేసేవారు. జొన్న అంబలి, మక్క గట్కానే ఆహారంగా తీసుకుంటుండేవారు. ప్రాజెక్టు నిర్మాణంతో జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ ప్రాంతాల్లో వరిపంట సాగు పెరిగింది.

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో స్థితిగతులు మారాయి...: గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఆదర్శ రైతు, నాగారం



శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో మా స్థితిగతులు పూర్తిగా మారాయి. నీటి వనరులు లేక చాలా ప్రాంతాల్లో భూములన్నీ బీడులుగానే ఉంటుండేవి. శ్రీరాంసాగర్ నిర్మాణం పూర్తయ్యాక ఎన్నో మార్పులు వచ్చాయి. ఒకప్పుడు జొన్న గట్కా, అంబలి తాగి బతికాం. కాలువ నీళ్లతో వరి పంట సాగు చేసుకుని అన్నం తిన్నాం.

బీడు భూములు బంగారు నేలలుగా మారాయి..: శంకర్, కాడా సీఈ



శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో బీడు భూములు బంగారు నేలలుగా మారాయి. కాకతీయ కాలువ ద్వారా నీరు రావడంతో అప్పటివరకు బీడుగా ఉన్న భూములు సస్యశ్యామలంగా మారాయి. రెండు పంటలకు నీరు ఇవ్వడం వల్ల రైతులు ఆర్థికంగా ఎదిగారు. ఈ ప్రాంతంలో జీవన స్థితిగతులు కూడా మారాయి. విద్య, వైద్యం కూడా చాలా మెరుగుపడింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో ఈ ప్రాంతవాసులు రెండు పూటలా భోజనం చేస్తున్నారు.

కాళేశ్వరంపై నేడు ప్రజాభిప్రాయ సేకరణ

● కేంద్ర పర్యావరణ బృందం రాక
● ప్రజలను సమీకరిస్తున్న టీఆర్ఎస్
● కరీంనగర్ రాజశ్రీ గార్డెన్ వేదిక

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

తెలంగాణలోని కోటి ఎకరాల మాగాణాన్ని సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును తెరపైకి తెచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నది. ఏడాదిలోగా పంపుహౌస్‌ల నిర్మాణ పనులు పూర్తిచేసి ఈ ప్రాజెక్టు నీటిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు తరలించడం ద్వారా దాని ఆయకట్టుకు సాగునీరందించడంతోపాటు మిడ్ మానేరు ద్వారా ఇతర జిల్లాలకు నీటిని పంపించాలని భావిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాజెక్టు కోసం చేస్తున్న భూసేకరణకు అడ్డుతగులుతూ కోర్టుల్లో కేసులు వేయిస్తున్నదని టీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ప్రభుత్వం ప్రజల హక్కులను హరిస్తూ వారికి ఆమోదయోగ్యం కాకున్నా బలవంతంగా భూసేకరణ చేస్తున్నదని, డబ్బులు దండుకోవడానికే రీ-డిజైనింగ్ చేసి ఈ ప్రాజెక్టును చేపడుతున్నారని, దీనివల్ల పెద్దగా ప్రయోజనమేమీ లేదని కాంగ్రెస్ చెబుతున్నది.

● కరీంనగర్ రాజశ్రీ గార్డెన్‌లో..

ఈ నేపథ్యంలో ఈ నెల 22న కేంద్ర పర్యావరణ శాఖ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరగనున్నది. పర్యావరణ అనుమతుల కోసం ఈ ప్రజాభిప్రాయ సేకరణ జరగనుండగా దీనిని ప్రాజెక్టుపట్ల ప్రజల అభిప్రాయం ఎలా ఉందో చాటేందుకు వినియోగించుకోవాలని అధికార పార్టీ భావిస్తున్నది. 45 రోజుల క్రితమే ఈ ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి అందుకు రేకుర్తిలోని రాజశ్రీ గార్డెన్‌ను వేదికగా ఏర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టుకు ప్రజల ఆమోదం ఎంతగా ఉందో కేంద్ర బృందం ఎదుట ప్రదర్శించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉన్నది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల వద్ద గోదావరి నదిపై నిర్మించే మూడు బ్యారేజీలు, ఆ బ్యారేజీలకు అనుబంధంగా నీటిని ఎత్తిపోయడానికి నిర్మిస్తున్న పంపుహౌస్‌లతో ప్రజలకు లాభమేకాని ఏమాత్రమూ నష్టం లేదని ప్రజలు భావిస్తున్నారని ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడయ్యేలా అధికార పార్టీ చర్యలు తీసుకుంటున్నది.

● ఉమ్మడి జిల్లా నుంచి ప్రజల సమీకరణ..

ఉమ్మడి కరీంనగర్ పరిధిలోని కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల నుండి గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలతోపాటు ఇతర ప్రజలు కూడా వచ్చి ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ మద్దతు ప్రకటించాలని ఆయా ప్రాంతాల శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు విజ్ఞప్తులు చేశారు. వారందరిని ఈ ప్రజాభిప్రాయ సేకరణ సభకు తరలించేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు గృహంలో శనివారం సాయంత్రం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌తో సమావేశం నిర్వహించారు. ఈ నెల 22న రేకుర్తిలో, 24న మెట్‌పల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ ఉన్నందున నాలుగు జిల్లాల పరిధిలోని ప్రజలు ఈ సమావేశానికి హాజరై ప్రాజెక్టు నిర్మాణానికి అనుకూలంగా ఉన్న విషయాన్ని స్పష్టం చేసేలా చూడాలని కోరారు. ఆ మేరకు ఉమ్మడి జిల్లా పరిధిలోని అందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తమ తమ పరిధిలోని ప్రజాప్రతినిధులకు సూచనలు జారీచేసి ప్రజలు తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భూసేకరణ విషయంలో ప్రజలకు అన్యాయం జరుగుతున్నదని పలు ఆందోళనలు చేపట్టిన కాంగ్రెస్‌కు మాత్రం ఈ ప్రజాభిప్రాయ సేకరణ అంశమే తెలిసినట్టు లేదు. ఆ పార్టీతోపాటు విపక్ష పార్టీల్లోను ప్రజాభిప్రాయ సేకరణపై కదలిక లేదు. ప్రాజెక్టు పరిధిలోని జిల్లాల్లో ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు ప్రజాభిప్రాయ సేకరణ జరగనున్నది. రేకుర్తిలో జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియకు కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు దీనికి హాజరువుతారు.

'181 సేవలు వినియోగించుకోవాలి'

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ఉమెన్ హెల్ప్ లైన్ 181 టోల్ ఫ్రీ నెంబర్ సేవలను వినియో గించుకోవాలని కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మహిళలు, బాలికలపై దాడులు, హింసలు, లైంగిక వేధింపులకు అడ్డుకట్టవేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉమెన్ హెల్ప్‌లైన్ 181 సేవలపై రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 181 హెల్ప్‌లైన్ మహిళలకు గృహహింస, పనిచేసే చోట, లైంగిక, వరకట్నపు వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, రవాణాల నివారణకు పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ వి రాములు, డీఆర్‌డీవో వెంకటేశ్వర్‌రావు, మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమాధికారి ఎం శారద పాల్గొన్నారు.

29న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 29న ఉదయం 11గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

తెరుచుకున్న బ్రహ్మణపల్లి పాఠశాల

● విద్యార్థుల విజయం

పెద్దపల్లిరూరల్: విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని నెల క్రితం మూసివేసిన మండలంలోని బ్రహ్మణపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ అధికారులు సోమవారం తిరిగి ప్రారంభించారు. కేవలం 29 మంది విద్యార్థులే ఉన్నారని పాఠశాలను మూసివేసిన అధికారులు ఉపాధ్యాయులను ఇతర ప్రాంతాలకు పంపించి, విద్యార్థులను వేరే పాఠశాలల్లోకి తరలించారు. పాఠశాల తెరువాలని నెల రోజులుగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతూ వచ్చారు. జిల్లా కేంద్రానికి చేరుకొని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టకుండా అడ్డుకున్నారు. ఇతర గ్రామాల్లో కేటాయించిన పాఠశాలకు విద్యార్థులు వెళ్లకుండా ఆందోళనలు చేశారు. పాఠశాల తెరవాలని హైకోర్టుకు పోస్టుకార్డులు పంపించారు. శనివారం న్యాయవిజ్ఞాన సదస్సుకు వచ్చిన న్యాయమూర్తులకు గోడు వెళ్లబోసుకున్న గ్రామస్థులు కార్యక్రమానికి వచ్చిన డీఈవో వెంకటేశ్వర్‌రావును అడ్డుకుని



డీఈవో కారును అడ్డుకుంటున్న విద్యార్థులు (ఫైల్)

స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన కారు ఎదుట బైఠాయించారు. చివరకు సోమవారం తెరు స్తామని డీఈవో ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారు. కాగా సోమవారం పాఠశాలకు 20 మంది విద్యార్థులు హాజరయ్యారు. హెచ్ఎం సురేంద్రకుమార్, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు విద్యార్థులందనీ ఒకేచోట కూర్చోబెట్టి తరగతులు నిర్వహించారు. నెల రోజులు గా పాఠశాల విషయంపై ఉద్రిక్తతంగా ఉన్న గ్రామం లో ప్రస్తుతం ప్రశాంత వాతవరణం నెలకొంది. పాఠశాలను తిరిగి తెరిపించడంలో విద్యార్థులు విజయం సాధించారని గ్రామస్థులు అంటున్నారు.

శ్రీరాంసాగర్‌కు వరద ఉధృతి

● ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు
● 19.91 టీఎంసీలకు చేరిన నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: శ్రీరాంసాగర్‌కు వరద నీరు పోటెత్తింది. నిన్న, మొన్నటివరకు నీరు లేక వెలవెలబోయిన ప్రాజెక్ట్‌కు ఒక్కసారి వరద ఉధృతి పెరిగింది. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్ట్‌లోకి ఒక్కరోజే 9 టీఎంసీల నీరు వచ్చి చేరింది. మహారాష్ట్రలోని నాందేడ్, విదర్భలతో పాటు నిజామాబాద్, మెదక్ ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురవడంతో ఆదివారం అర్ధరాత్రి నుంచే ఇన్‌ఫ్లో పెరిగింది. రెండు రోజులుగా ప్రాజెక్ట్‌లోకి స్వల్పంగా వరద నీరు రాగా, ఆదివారం 5 వేల క్యూసెక్కులు, సోమవారం తెల్లవారుజాము వరకు భారీగా పెరిగింది. మహారాష్ట్రలోని అంధూరా ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో అక్కడి నుంచి దాదాపు 30 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్ట్‌లోకి వచ్చి చేరింది. నిజామాబాద్ జిల్లాలోని నల్ల వాగు నుంచి దాదాపు లక్షా 20 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్ట్‌లోకి వచ్చింది. దీనికి తోడు ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో కూడా భారీ వర్షాపాతం నమోదు కావడంతో సోమవారం తెల్లవారుజామున ప్రాజెక్ట్‌లోకి లక్షా 96 వేల క్యూసెక్కులు వచ్చింది.



శ్రీరాంసాగర్‌లో పెరిగిన నీటిమట్టం

మధ్యాహ్నం నుంచి కాస్త వరద నీరు తగ్గుతూ వచ్చింది. సోమవారం తెల్లవారుజామున 6 గంటలకు 39,445 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, నీటిమట్టం 13.064 టీఎంసీలకు పెరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు లక్షా 80 వేల క్యూసెక్కులు ఉండగా, ప్రాజెక్ట్ నీటిమట్టం 16 టీఎంసీలకు చేరుకుంది. మధ్యాహ్నం 2:30 గంటలకు 1,90,930 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, నీటిమట్టం 16.487 టీఎంసీలకు పెరిగింది. మధ్యాహ్నం నుంచి కాస్త ఇన్‌ఫ్లో తగ్గుతూ వచ్చింది. సాయంత్రం 4 గంటలకు ఇన్‌ఫ్లో 1,16,765 క్యూసెక్కులు ఉండగా, నీటిమట్టం 17.601 టీఎంసీలకు చేరుకుంది. రాత్రి పది గంటలకు ప్రాజెక్ట్‌లోకి ఇన్‌ఫ్లో 1,16,765 క్యూసెక్కులు ఉండగా, నీటిమట్టం 19.91 టీఎంసీ(1064.40 అడుగులు)లకు చేరుకుంది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో విష్ణుపురి, జైక్వాడ్ ప్రాజెక్ట్‌లు కూడా నిండిన్నట్లు సమాచారం. రాత్రి ఏ సమయంలోనైనా విష్ణుపురి గేట్లు తెరిచే అవకాశం ఉండడంతో ప్రాజెక్ట్‌లో నీటిమట్టం మరింత పెరిగే అవకాశముందని ఎస్సారెస్పీ అధికారులు పేర్కొంటున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

తెలంగాణ స్థాయి ఖోఖో పోటీల్లో

ఛాంపియన్‌గా జిల్లా మహిళల జట్టు

● తృతీయ స్థానం సాధించిన జిల్లా పురుషుల జట్టు



రాష్ట్ర ఖోఖో పోటీల ఛాంపియన్ షిప్ ట్రోఫి అందుకుంటున్న జిల్లా మహిళల జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్: 51వ రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీల్లో చాంపియన్‌గా జిల్లా మహిళల జట్టు నిలువగా, పురుషుల జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. హైదరాబాద్ జిల్లా ఎల్‌బినగర్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఈ నెల 17, 18, 19, 20 తేదీలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖోఖో పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. ఈపోటీల్లో విశేష ప్రతిభ చూపిన జిల్లా మహిళల జట్టు సాయంత్రం నిర్వహించిన ఫైనల్ పోటీలలో 09-05 పాయింట్లు ఇన్నింగ్ తేడాతో హైదరాబాద్ జట్టుపై గెలుపొంది చాంపియన్‌గా నిలిచారని జిల్లా ఖోఖో సంఘ అడహాక్ కమిటీ చైర్మన్ జి ఈశ్వర్, సభ్యుడు వై మహేందర్‌రావు తెలిపారు. అలాగే పురుషుల విభాగంలో తృతీయ స్థానం గురించి జరిగిన మ్యాచ్‌లో జిల్లా పురుషుల జట్టు 10-6 పాయింట్ల తేడాతో ఖమ్మం జట్టుపై గెలుపొంది తృతీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. మహిళల జట్టుకు కోచ్‌గా ఆర్ తిరుపతిరెడ్డి, పురుషుల జట్టుకు కోచ్, మేనేజర్లుగా లక్ష్మణ్, కుమారస్వామిలు వ్యవహరించారని తెలిపారు. రాష్ట్రస్థాయి చాంపియన్స్‌గా నిలిచి న జట్టును జిల్లా విద్యాధికారి పి రాజీవ్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ నందెల్లి మహిపాల్, పెటా అధ్యక్ష, కార్యదర్శులు కడారి రవి, అంతడ్పుల శ్రీను, పీఈటీలు సూర్యప్రకాశ్, సమ్మిరెడ్డి, సిహెచ్ తిరుపతిరెడ్డి, రవీందర్, శ్రీలత, ఎస్ కె మొయినోద్దీన్, కె సం తోష్, వివిధ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.



తృతీయ స్థానం సాధించిన జిల్లా పురుషుల జట్టు

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.
లింగం : ఏమన్నాడేంటి?
సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.
లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.
అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్


1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కుఎవ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్


1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAKSHMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
CINEMAS 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX KVK 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్కోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Cinemas లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
గెలాక్సి 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా
ఆరాదన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అలియాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఆంధ్రజ్యోతి

16 ✶

చొప్పదండి

మంగళవారం 22 ఆగస్టు 2017

చొప్పదండి । గంగాధర । రామడుగు

సంస్కరణలకు నిలయం గంగాధర ఠాణా

● కేసుల ఛేదన..అక్రమ దందాలకు చెక్ ● చౌరస్తా కూడలిపై ప్రత్యేక దృష్టి



ప్రమాదరహితంగా మార్చిన గంగాధర చౌరస్తా



రికవరి చూపుతున్న ఎస్సై రాజ్ (ఫైల్)

గంగాధర : అక్రమ దందాలకు చెక్ పెట్టి. అనతి కాలంలోనే అనేక చోరీలను ఛేదించిన గంగాధర ఠాణా అనేక సంస్కరణలకు నిలయంగా మారింది. ఎస్సై స్వరూప్ రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరిస్తూ చౌరస్తా కూడలిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆక్రమణల తొలగింపుతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నడుం బిగించారు. పద్మవ్యూహాన్ని తలదన్నే తీరులో ఉన్న గంగాధర చౌరస్తా కూడలిలో ఆక్రమణల తొలగింపు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా ఏ రూట్ నుంచి ఏ వాహనం వచ్చిన ఆగుపడేలా తీర్చిదిద్దారు. గుట్కా, మట్కా, గుడుంబా, జూదం, బహిరంగ మద్యపాన నిషేధంపై ఉక్కుపాదం మోపి పల్లెల్లో ప్రశాంత వాతావరణం కల్పించారు. రోడ్డు ప్రమాదాల గుర్తింపు, దొంగతనాలు, దోపిడీల నియంత్రణకు చౌరస్తా కూడలిలోనే ప్రతి రూట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గస్తీని ముమ్మరం చేయడం, బ్లూకోర్టు, ప్రత్యేక నిఘా టీంలను ఏర్పాటు చేశారు.

దీంతో 12 మాసాల వ్యవధిలో గంగాధర ఠాణా పరిధితోపాటు పలు చోట్ల దోపిడీ, దొంగతనాలకు పాల్పడిన ముఠాలను పట్టుకుని 27 చోరీ కేసులను ఛేదించి 15 లక్షల 38 వేల రూపాయల విలువ గల బంగారు, వెండి ఆభరణాలు, నగదును దొంగల నుంచి రికవరి చేశారు.

ఇళ్లు, కుటుంబాలను ఆర్థికంగా దిగజార్చే జూదంపై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు 18 కేసులు నమోదు చేసి 93 మంది జూదరులను అరెస్టు చేసి 66,115 రూపాయలను రికవరి చేసి జూదం ఆటక ట్టించారు. ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను పల్లె పల్లెలో విచ్చల విడిగా అమ్ముకాలు చేయకుండా కిరాణాలు, జనరల్ స్టోర్స్ దుకాణాలపై దాడులు నిర్వహించి 2,70,757 విలువ గల గుట్కా సంచులను పట్టుకుని విక్రయాలను అరికట్టారు.

నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదపడే సీసీ కెమెరాలు ప్రతి పల్లెలో ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిస్తూ మండలంలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛంద యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, దుకాణదారులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల సహకారంతో నిధులు సమీకరించి నిరంతర నిఘా ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపారు.

సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం

వీటితోపాటు గ్రామాల్లో ఇంకా ప్రబలుతున్న మూఢనమ్మకాల నిర్మూలనకు కళా బృందాల ప్రదర్శనలు, స్వచ్ఛ్ భారత్‌లో భాగంగా ఇస్లాంపూర్, ఇస్తారిపల్లి గ్రామాలను దత్తత తీసుకుని గ్రామాలు, వీధులు, పరిసరాల పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్య పరిచారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న హరితహారంలో పోలీసులు భాగస్వాములై ప్రతి గ్రామంలో మొక్కల పెంపకానికి నడుం బిగించారు. విరివిగా మొక్కలు నాటిన స్వచ్ఛంద సంస్థలు, యువకులను ప్రోత్సహించారు. రంగారావుపల్లి గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు గాలి బాపున్‌ను సన్మానించి ఇతరులు మార్గదర్శకంగా మారాలనే సందేశాన్ని చాటి చెప్పారు.

అందరి సహకారంతో ముందుకు సాగుతున్నాం

-ఎస్ స్వరూప్ రాజ్, ఎస్సై, గంగాధర



ప్రజలు, పోలీస్ ఉన్నతాధికారులు, పత్రికా విలేకర్ల సహకారంతో నేరాల నియంత్రణ, అక్రమ దందాలకు చెక్ పెడుతున్నాం. ఆక్రమణల తొలగింపుతో ట్రాఫిక్ నియంత్రణకు అనువుగా, ప్రమాదరహితంగా మార్చాం. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరిస్తూ ప్రజలకు చేరువయ్యే స్వచ్ఛ్ భారత్, హరితహారంలో భాగస్వాములం అయ్యాం. ప్రజలను చెడు వ్యసనాలకు దూరం చేయడానికి వీలుగా పల్లె పల్లెలో విచ్చలవిడిగా సాగే జూదం, గుట్కా, గుడుంబా, బహిరంగ మద్యపానంను అరికట్టాం.

పోచమ్మ ఆలయం వద్ద హరితహారం

గంగాధర : మండలంలోని గర్శకుర్తి గ్రామంలోని పోచమ్మ ఆలయం ఆవరణలో స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం హరితహారం ద్వారా మొక్కలు నాటారు. ఆలయం ఎదుట, చుట్టు పక్కల పలురకాల మొక్కలను నాటారు. నీడలేక భక్తులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కట్ట శ్రీనివాస్, రాజమౌళి, నాగయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు



భజన చేస్తున్న భక్తులు

చొప్పదండి: చొప్పదండిలోని శ్రీ శివకేశవ ఆలయంలో శ్రావణమాస చివరి రోజును పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామున నుంచే భక్తులు భారీ సంఖ్యలో హాజరై అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసాయి ఆంజనేయ భక్తి బృందం భజన కార్యక్రమాన్ని నిర్వహించగా అన్నదానం కార్యక్రమం జరిగింది. ఎంపీపీ భూంరెడ్డి, జడ్పీటీసీ సాంబయ్య, ఎస్ఐ చంద్రశేఖర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు వివేకానంద యూత్ క్లబ్ అర్చక కమిటీ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసింది.

వెదిర రెడ్డి సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

రామడుగు: వెదిరలోని శ్రీవినాయక రెడ్డి సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాల్లబండి శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా రాల్లబండి పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వంగల తిరుపతిరెడ్డి, ఎడెల్లి వేణుగోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వంచ సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కోతి శ్రీనివాస్ రెడ్డి, వంచ రాంగోపాల్‌రెడ్డి, కోశాధికారిగా వంచ రాజిరెడ్డి కార్యవర్గ సభ్యులుగా ప్రభాకర్‌రెడ్డి,భూంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్ రెడ్డి,లచ్చిరెడ్డి తదితరులను రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంచ సుదర్శన్‌రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు.

23,24 తేదీ ల్లో ఎస్‌జీఎఫ్ సెలక్షన్స్

రామడుగు: రామడుగు మోడల్ స్కూల్‌లో 23, 24 తేదీల్లో స్కూల్‌గేమ్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) సెలక్షన్లను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో వేణుకుమార్, పీడీ రవికుమార్‌లు తెలిపారు. అండర్14, అండర్ 17 బాలబాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్ ,అథ్లెటిక్స్‌లో సెలక్షన్లు కాగా 23న బాలురు, 24న బాలికలకు నిర్వహిస్తుండగా ఆసక్తి ఉన్నవారు ఉదయం 9.30 గంటలకు జనన ధృవీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

మండలానికి 10 వేల కొబ్బరి మొక్కలు



కొబ్బరి మొక్కలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

రామడుగు: రామడుగు మండలంలోని 22 గ్రామాలకు 10 వేల కొబ్బరిమొక్కలు పంపిణీ చేసినట్లు ఏపీవో చంద్రశేఖర్ తెలిపారు. దత్తోజీపేటలో కొబ్బరి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ గంట్ల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు క్రమశిక్షణకు దోహదపడతాయి



మాట్లాడుతున్న సీఐ రమేశ్

చొప్పదండి: క్రీడలు విద్యార్థుల క్రమశిక్షణకు దోహదపడతాయని సీఐ సిహెచ్ రమేశ్ అన్నారు. నవోదయ విద్యాలయంలో రాష్ట్రస్థాయి క్లస్టర్ లెవల్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, నవోదయ విద్యాలయాల్లో క్రీడలకు ప్రాముఖ్యత కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. కాగా జిల్లా క్రీడల అభివృద్ధిఅధికారి అశోక్ క్రీడలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగతాయారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, పీఈటీ, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా రాష్ట్రంలోని 10 జిల్లాల నవోదయ విద్యాలయాల నుంచి 250 మంది క్రీడాకారులు రాగా కబడ్డీ, ఖో-ఖో, చెస్, యోగా పోటీలను నిర్వహించి రీజనల్ స్థాయి(దక్షిణ భారత్)లో పోటీలకు ఎంపిక చేయనున్నారు.

విదేశాలల్లో మరణించి వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



పరామర్శిస్తున్న మ్యాక లక్ష్మణ్

రామడుగు: విదేశాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులకు రూ 10 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ పార్లమెంటరీ ఇన్‌చార్జి మ్యాక లక్ష్మణ్ అన్నారు. మస్కట్‌లో అనారోగ్యంతో మృతి చెందిన రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన పాలమాకుల సత్తయ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు తడగొండ శంకర్, నాయకులు పడిగే మల్లయ్య, కత్తెరపాక ఆంజనేయులు ,జెట్‌పల్లి అనిల్, తడగొండ త్రినాథ్ వర్మ, అంజయ్య, కొమురయ్య, పోచయ్య,లక్ష్మణ్, పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

గంగాధర : గంగాధర మండలం ఆచంపల్లి గ్రామంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ కింద విడుదలైన చెక్కులను జడ్పీటీసీ ఆకుల శ్రీలత బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఎంపీ వినోద్‌కుమార్ సిఫారసు మేరకు గర్శకుర్తికి చెందిన రేణికుంట రామస్వామికి రూ. 12 వేలు, పత్తికుంటపల్లికి చెందిన రాజగోపాల్‌కు రూ. 11 వేలు, కురిక్యాలకు చెందిన ప్రవీణ్‌కు రూ. 12 వేల చెక్కులు విడుదల కాగా వాటిని జడ్పీటీసీ పంపిణీ చేశారు. తూం మల్లారెడ్డి, ఆకుల మధుసూదన్, ద్యావనపెల్లి భూమయ్య పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రామడుగు: రామడుగు మండల కేంద్రంలో బ్రిలియంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పూజించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వినాయకుడి వేషధారణతో గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తు మట్టి వినాయకులనే పూజించండి. పర్యావరణాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ తోట కిరణ్ తదిత రులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఎంఆర్ టీకాలు

రామడుగు: మండలంలోని పలుగ్రామాల్లో ఎంఆర్ టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వెలిచాల ,దేశరాజ్‌పల్లి, దత్తోజీపేట తదితర గ్రామాల్లో విద్యార్థులకు వైద్య సిబ్బంది టీకాలు వేశారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

చొప్పదండి: మండలంలోని భూపాలపట్నంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ మంచాల మల్లేశం, ప్రధానోపాధ్యాయుడు సముద్రాల ఆంజయ్య, ఉపాధ్యాయులు మొహియోద్దీన్, పుష్పలత, కొండాల్ రెడ్డి, భార్గవాచార్యులు, త్రివేణి, లక్ష్మి, ఏఎన్ఎం అమరావతి, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017
3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2, 2) 1, 3) 5, 4) 3, 5) 1
6) 1, 7) 3, 8) 5, 9) 2, 10) 1
11) 1, 12) 4, 13) 3, 14) 1, 15) 1
16) 5, 17) 1, 18) 1, 19) 1, 20) 2, 21) 2
22) 1, 23) 3, 24) 1, 25) 4, 26) 5, 27) 2
28) 3, 29) 1, 30) 2, 31) 2, 32) 5, 33) 4

ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^5 J బి) 36 x 10^5 ev
సి) 36 x 10^6 J డి) 36 x 10^3 J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^4 T బి) 10^3 T సి) 10^2 T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.


23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^2 Ω బి) 10^4 Ω సి) 10^5 Ω డి) 10^6 Ω

30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు					
			25) సి	34) బి	43) డి
1) బి	9) సి	17) ఎ	26) బి	35) సి	44) సి
2) సి	10) డి	18) బి	27) సి	36) బి	45) బి
3) బి	11) బి	19) సి	28) డి	37) సి	46) ఎ
4) ఎ	12) డి	20) బి	29) సి	38) ఎ	47) ఎ
5) డి	13) సి	21) బి	30) బి	39) సి	48) బి
6) బి	14) బి	22) బి	31) బి	40) బి	49) సి
7) బి	15) ఎ	23) ఎ	32) సి	41) డి	50) బి
8) ఎ	16) బి	24) ఎ	33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 198

విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్

అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి

వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు

ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.1000

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.

ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

చిరునామా: Director of Medical Education, AP, Vijayawada

వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.

కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు

కోర్సు ఫీజు: రూ.18,000

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25

వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది

కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్

అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.

ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.

క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు

క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26

యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**నకు దరఖాస్తులు కోరుతోంది.


విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్

అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11

వెబ్‌సైట్: www.iitbmonash.org

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 కరీంనగర్
మంగళవారం 22-8-2017



భూ సేకరణ వేగవంతంగా పూర్తిచేయాలి

● జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయుటకు అవసరమైన భూ సేకరణ వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైన చోట లైసెన్సు సర్వేయర్లను ఉపయోగించుకొని సర్వే పనులను వేగవంతంగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ బద్రి శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి ఆయేషా మస్రత్ ఖానం, ఆర్డీవోలు రాజాగౌడ్, చెన్నయ్య, ఇరిగేషన్ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్



భారత ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడుకు స్వాగతం పలుకుతున్న ఆర్థిక, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్



రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు సోమవారం హైద్రాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడిని కలిశారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమంలో వెంకయ్యనాయుడిని శాలువాతో సత్కరించారు.

- హుజూరాబాద్

గణేశ్ మండపాల నిర్వాహకులు

అప్రమత్తంగా ఉండాలి

● సీపీ వీబీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం : గణేశ్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండపాల నిర్వాహకులు, వలంటీర్లు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి అన్నారు. గణేశ్ నవరాత్రోత్సవాలను ఆధ్యాత్మిక, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సోమవారం కమిషనరేట్ కేద్రరంలోని జాన్ విల్సన్ స్మారక ఓపెన్ ఎయిర్ థియేటర్ ఆవరణలో గణేశ్ మండపాలని ర్వాహకులు, వలంటీర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈకార్యాక్రమానికి ముఖ్యఅథితిగాహాజరైన సీపీ వీబీ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ గణేశ్ మండపాల వద్ద ఎలాంటి అసాంఘిక చర్యలు జరుగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రివేళల్లో నలుగురికి తక్కువ కాకుండా వలంటీర్లు గణేశ్ మండపాల వద్ద ఉండాలని సూచించారు. ఊరేగింపులను మధ్యాహ్నం ప్రారంభించి అర్ధరాత్రిలోగా నిమజ్జనం కార్ర్యమం పూర్తయ్యే విధంగా సహకరించాలని కోరారు. గణేశ్ మండపాలకు 100 మీటర్ల దూరంలో వాహనాల పార్కింగ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. భక్తులు క్యూ పద్ధతిలో దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్నిరకాల అనుమతులు తీసుకుని విగ్రహాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి విగ్రహం వద్ద పాయింట్ బుక్‌లను ఏర్పాటు చేయనున్నామని, పెట్రోలింగ్‌కు వచ్చిన పోలీసులు పాయింట్ బుక్‌లో సంతకం చేస్తారని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు యూనిఫారం లేని పోలీసులమని భావించి శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని కోరారు. హైదరాబాద్ నుండి వచ్చిన సిటీ సెక్యూరిటీ వింగ్ ఇన్‌స్పెక్టర్ నాగసాయి వివిధ రూపాల్లో బాంబులు, వాటిని గుర్తించే విధానాలను గణేశ్ మండపాల నిర్వాహకులకు వివరించారు. బాంబు పేలుళ్ల ద్వారా ఎలాంటి విధ్వంసాలు ఉంటాయి, వాటి తీవ్రతను తెలియజేస్తూ పరేడ్ మైదానంలో విన్యాసాలనుప్రదర్శించారు. కొబ్బరి, గుమ్మడి కాయలలో బాంబులె ఎలా ? అవుర్చుతారు. ఏ విధంగా పేలు జరుపుతారు ఈ పేలుళ్ల ప్రమాదాలను ఏ విధంగాపసిగట్టటం, నియంత్రించటంలో మెలకువలను ఇన్‌స్పెక్టర్ నాగసాయి మండపాల నిర్వాహకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు వి తిరుపతి, ఎం రవీందర్ రెడ్డి, కమిషనరేట్ పరిధిలోని సిఐలు తుల శ్రీనిఆవస్‌రావు, టి మహేష్‌గౌడ్, జి విజయ్‌కుమార్, ప్రశాంత్‌రెడ్డి, రమణమూర్తి, రమేష్, ఎస్ఐ, ఆర్ఐ గంగాధర్, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోలీసు కమిషనర్ వీబీ కమలాసన్‌రెడ్డి



పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో బాంబు పేలుడు విన్యాసాలు

● బస్టాండ్‌లో బాంబు పేలుళ్లపై విన్యాసాల ప్రదర్శన...

కరీంనగర్‌లోని బస్టాండ్‌లో ప్రయాణీకులకు వివిధ రూపాల్లో ఉండే బాంబులు, వాటిని గుర్తించే విధానం, పేలుళ్ల తీవ్రతను తెలియజేస్తూ విన్యాసాలను ప్రదర్శించారు. ప్రయాణీకులు నిపుణుల సూచనలను ఆసక్తిగా ఆలకించారు. అనుమానాస్పద వస్తువులు కనిపించినట్లయితే వాటిని తాకకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కరీంనగర్ ఒకటవ ఠాణా సీఐ తుల శ్రీనివాసరావు అన్నారు.ఒక పేలుడు జరిగిన తరువాత వెంటనే అక్కడకు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మళ్ళీ పేలుడు జరిగే అవకాశముంటుందన్నారు. హైదరాబాద్ సిటి సెక్యూరిటీ వింగ్ ఇన్‌స్పెక్టర్ నాగసాయి మాట్లాడుతూ అపరచిత వ్యక్తులు,వస్తువులు కనిపించన సమయంలో ప్రజలు అప్రమంత్తంగా ఉండాలన్నారు. అనుమానిత వస్తువులను తాకకుండా దూరం నుంచి గమనిస్తూ స్థానిక పోలీసులకు, డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. రద్దీగా ఉండే ప్రాంతాలలోనే సంఘ వ్యతిరేక శక్తులు పేలుళ్ళకు పాల్పడే అవకాశముంటుందని ప్రజల అప్రమత్తతో ఇటువంటి పేలుడు సంఘటనలను నియంత్రించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ వంశీకృష్ణతో పాటు ఆర్టీసీ డిపో మేనేజర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఏకపక్ష వైఖరిని మార్చుకోవాలి

● డీఈవోకు ఉపాధ్యాయ సంఘాల హెచ్చరిక

కరీంనగర్ టౌన్: ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా, అవలంభిస్తున్న ఏకపక్ష వైఖరిని వెంటనే మార్చుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.రాజీవ్‌కు జిల్లా ఉపాధ్యాయ సంఘాలు హెచ్చరించాయి. లేనిపక్షంలో అన్ని విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంతోపాటుగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నాయి. ఆదివారం కరీంనగర్‌లో జాలి మహేందర్‌రెడ్డి (పీఆర్‌టీయు టీఎస్), కటకం రమేశ్ (ఎస్టీయు టీఎస్), గడ్డం అశోక్ (టీఎస్‌యుటీఎఫ్), ఎం.ప్రతాపరెడ్డి (టీఆర్‌టీఎఫ్), చెరుకు ప్రద్యుమ్నకుమార్ (టీఎస్‌జీహెచ్‌ఎంఎ), పి.వేణుగోపాల్‌రావు(పీఆర్‌టీయు-టీ),పిన్నింటి బాల్‌రెడ్డి (ఆర్‌యుపీపీ), కోహెడ చంద్రమౌళి (డీటీఎఫ్), సింగం రాజమౌళి (టీడీటీఎఫ్), అంబటి వేణుకుమార్, వీరమల్ల రమణారావు (టీపీయుఎస్), గాజుల రవీందర్ (జీటీఎ), ఖాజానసీరుద్దీన్ (టీయుటీఎ), కడారిరవి (పిఈటీఎజీఎస్), ఖాద్రీ (టీటీఎఫ్), ముస్కు తిరుపతిరెడ్డి, చొల్లేటి శ్రీనివాస్, పింగలి రమేశ్‌రెడ్డి తదితరులు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో డీఈవో వైఖరిపై చర్చించి పలు అంశాలపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ 2016 అక్టోబర్ 15న జారీ చేసిన 440 ఉత్తర్వుల ప్రకారం జిల్లా సైన్స్ అధికారి (డీఎస్‌వో) పోస్టుకు సైన్స్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న హెడ్ మాస్టర్‌లతోబాటు స్కూల్ అసిస్టెంట్‌లను కూడా అర్హులుగా పేర్కొన్నప్పటికీ కేవలం హైస్కూల్ హెచ్‌ఎంలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని డీఈవో పత్రికా ప్రకటన జారీచేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. స్కూల్ అసిస్టెంట్లను డీఎస్‌వో పోస్టుకు అనర్హులు చేయడం డీఈవో ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించడం కాదా అని ప్రశ్నించారు. ఈ ఏడాది జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు (డీసీఈబీ)పరీక్ష ఫీజును ఒకేసారి 140శాతం పెంచారని, అది పేద విద్యార్థులకు భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండేళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల క్రీడల నిర్వహణ కోసం జిల్లాకు విడుదల చేసిన 77 లక్షలను మంజూరీ చేస్తే, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ మారి నెలలు గడుస్తున్నా ఆనిధులకు సంబంధించిన ఖర్చుల వివరాలను డీఈవో బయటపెట్టడం లేదన్నారు. ఎస్ఎస్‌సీలో నూరుశాతం ఫలితాలు సాధించిన తిమ్మాపూర్ మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సమావేశానికి ఆహ్వానించి వారిని అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సర్వీసు క్రమబద్ధీకరణ, ప్రొబేషన్ డిక్లరేషన్ ఉత్తర్వులు జారీ వంటి సమస్యలు పెండింగ్‌లోఉన్నాయని పేర్కొన్నారు.ఉపాధ్యాయ సంఘాలతో డీఈవో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి.